నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
బుధవారం 05 జులై 2023
1

పిడుగుపాటుకు 9 మేకలు మృత్యువాత



ఒకరికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ-గణపురం

పిడుగుపాటుకు 9 మేకలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... దుబ్బపల్లి గ్రామానికి చెందిన మేకల రాములు మేకల రాజయ్య, సాంబయ్య ముగ్గురు కలిసి మేకలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో మోరంచ ఒడ్డు వద్ద మేకలను మేపుతుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో భారీ వర్షం పడింది. దీంతో కొన్ని మేకలతోపాటు రాజయ్య, రాములు చెట్టు కిందకి వెళ్లారు. ఈక్రమంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో 9మేకలు మృత్యువాతపడ్డాయి. ఉరుములు, మెరుపులకు రాములు స్పృహ కోల్పోగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృత్యువాత పడిన మేకల విలువ రూ.లక్ష50 వేల ఉంటుందని, తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి మహదేవపూర్ గ్రామాల్లో సోమవారం రాత్రి మంథనిఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు సుడిగాలి పర్యటన చేశారు. పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం పలు శుభ శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, బ్లాక్స్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు, మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, యూత్ మండల అధ్యక్షులు అశోక్, మహిళా మండల అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మైనార్టీనాయకులు, తదితరులు ఉన్నారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

పంచాయతీరాజ్ శాఖ ఏఈ



నవతెలంగాణ-మహబూబాబాద్

లంచం తీసుకుంటూ ఎసీబీకి పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ పట్టుబడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్‌శాఖ ఈఈ కార్యాలయంలో బుధవారం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌గౌడ్ కథనం ప్రకారం... పెద్దవంగర మండలం కాన్వాయిగూడెం గ్రామంలో కాంట్రాక్టర్ కర్ర అశోక్‌రెడ్డి రూ. 13లక్షల60వేలతో వైకుంఠ ధామం పనులను చేశాడు. ఈ పనులకు బిల్లు చెల్లింపు కోసం పంచాయితీరాజ్‌శాఖ ఏఈ దొడ్డ లలిత కాంట్రాక్టర్ రూ.6వేలు లంచం డిమాండ్ చేసింది. కాగా కర్ర అశోక్ రెడ్డి రూ.5వేలు ఇస్తానని ఒప్పుకుని ముందుగా రూ.3వేలు ఇచ్చాడు. ఈ విషయాన్ని వరంగల్ ఏసీబీ అధికారులను ఫిర్యాదు చేశాడు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ గౌడ్ సిబ్బందితో రంగంలోకి దిగాడు. మిగతా రూ.2వేల లంచంను మానుకోట ఈఈ కార్యాలయంలో ఏఈ లలిత తీసుకుంటుండగా తనిఖీలు చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసుపై పూర్తిగా విచారించిన అనంతరం కోర్టులో ప్రవేశపెడతామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ- హన్మకొండ

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ పోరాట యోధులను స్మరించుకునేందుకు సమావేశ హాల్ కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహనీయుల చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలిసేలా ప్రభుత్వమే అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడుతున్న తమను చూసి అనేకమంది తెలంగాణ వస్తే ఏమొస్తుందంటూ హేళన చేశారని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధి జరుగుతుందని నిరూపించామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల పేరిట అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోను దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి గురించి నాటి ఉద్యమకారుడు నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేకసార్లు ప్రస్తావించేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పిడి శ్రీనివాస్ కుమార్ , బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, దొడ్డి కొమరయ్య ఫౌండేషన్ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



డేంజర్ జోన్‌లో గృహాలు సేకరించి

న్యాయం చేయాలి

డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రకటించకుంటే ఓసీ పనులు అడ్డుకుంటాం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని ఓసీపీ బ్లాక్-1కు 500 మీటర్ల డేంజర్ జోన్‌లో ఉన్న గృహాలు సేకరించి న్యాయం చేయాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భూ నిర్వాసితులు మాట్లాడారు. ఓసిపి వెదజల్లె దుమ్ము ధూలితో రోగాల భారీన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2008లో జెన్కో అధికారులు తమ వ్యవసాయ భూములు సేకరించి గృహాలు కూడా సేకరిస్తామని నమ్మించి నట్టేట ముంచారని ఆరోపించారు. తమ ఇండ్లకు ఏపీ జెన్కో పేరిట నెంబర్లు వేసి కాలయాపన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన ప్రిలిమినరీ నోటిఫికేషన్ ప్రకటించి రెండు నెలల్లో అభ్యంతరాలు ఉంటే తెలపాలని ప్రకటించారన్నారు. ఏడు నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించకుండా ప్రకటనలకే పరిమితమవుతున్నారని అన్నారు. తమ పంట భూములు ఓసీపీలో కోల్పోయి ఉపాధి లేక పని దొరక్క పస్తులుండే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఓసిపిలో విలువడే విషయ వాయువులు, కలుషిత కాలుష్యంతో అంతుచిక్కని రోగాల బారిన పడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోతున్నామని అన్నారు. డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్ల సేకరణకు పీఎన్ నోటిఫికేషన్ విడుదల చేసిన అధికారులు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రకటించి గృహాలను సేకరించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఓసిపి ఆవరణలో ఆందోళన చేపట్టి పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు బండి స్వామి, బొబ్బిలి రాజు గౌడ్, బొబ్బిలి రాజయ్య, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, రామిడి రాజ సమ్మయ్య, కుర్రి రాజయ్య, నాగభూషణం, రవి, శ్రీను, శంకర్, రాజయ్య, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

నేడు, రేపు జర్నలిస్టులు దరఖాస్తులు అందించాలి

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సిక్స్ మెన్ కమిటీ



నవతెలంగాణ- హన్మకొండ

వరంగల్ నగర పరిధి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందించాల్సిన నివేశన స్థలాల కోసం దరఖాస్తులను నేడు(బుధవారం), రేపు(గురువారం) అందించాలని సిక్స్ మెన్ కమిటీ తెలిపింది. నివేశన స్థలాల కోసం ఏర్పడిన సిక్స్ మెన్ కమిటీ మంగళవారం సమావేశమైంది. కన్వీనర్ బీఆర్ లెనిన్, కో-కన్వీనర్లు బొక్క దయాసాగర్, వేముల నాగరాజు, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్, బొల్లారపు సదయ్య పాల్గొని పలు నిర్ణయాలు తీసుకున్నారు. కాకతీయ, ఏకశిల జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేని జర్నలిస్టుల నుండి దరఖాస్తులను ఆహ్వానించాలని నిర్ణయించారు. నేడు,రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కౌంటర్లలో స్వీకరిస్తామని వెల్లడించారు. ఇందుకు సిక్స్‌మెన్ కమిటీ నిబంధనలను రూపొందించింది. ఐదు సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్నవారి నుండి దరఖాస్తు స్వీకరించాలని నిర్ణయించింది. దరఖాస్తు ఫారంతో పూర్తి సమాచారం అందించాలని వర్కింగ్ జర్నలిస్టులకు పిలుపునిచ్చింది. అనుభవాన్ని ధ్రువపరిచే జిరాక్స్ ప్రతులను దరఖాస్తులకు జత చేయాలని కమిటీ స్పష్టం చేసింది. అనుభవాన్ని ధ్రువపర్చేందుకు పనిచేస్తున్న సంస్థల ఇన్‌చార్జీలతో దరఖాస్తులపై తప్పనిసరిగా అటెస్ట్ చేయించి సమర్పించాలని సూచించారు. అందుబాటులో ఉండే స్థలాన్ని బట్టి సీనియార్టీ ప్రకారం అందరికీ నివేశన స్థలాలు అందిస్తామని సిక్స్ మెన్ కమిటీ పేర్కొంది. దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకునేందుకు కమిటీ సభ్యులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని స్పష్టం చేసింది. వర్కింగ్ జర్నలిస్టులకు ఏమైనా అనుమానాలుంటే వాటిని నివృత్తి చేసుకోవడం కోసం కమిటీ సభ్యులను సంప్రదించొచ్చని సూచించారు. జర్నలిస్టులు తొందరపడి సిక్స్ మెన్ కమిటీని నిందించే చర్యలను ఉపేక్షించబోమని, అలాంటి వారి దరఖాస్తులను తిరస్కరించేందుకు వెనకాడబోమని కమిటీ స్పష్టం చేసింది. పూర్తి పారదర్శకతతో కమిటీ చేస్తున్న కృషిని ప్రతీ ఒక్కరు అర్థం చేసుకుని ఈ బృహత్తర కార్యానికి సహకరించాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.



ఏ ముఖం పెట్టుకుని మోడీ వస్తున్నాడు ?

కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వ్యాగన్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్‌ను, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను తొక్కిపెట్టి ఏ ముఖం పెట్టుకొని ప్రధానమంత్రి మోడీ పీఓహెచ్ షెడ్ శంకుస్థాపనకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తెలంగాణ, కాజిపేట ప్రజల ఐదు దశాబ్దాల కల అన్నారు. 2014 రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు తెలియదా అని ప్రశ్నించారు. రెండు ప్రభుత్వాలు లోపాయి కారి ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలంగాణాలో మనుగడను కొనసాగించుకునేందుకు శంకుస్థాపనల పేరిట బీజేపీ ముందుకొస్తుననదని అన్నారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యాగన్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ కాజీపేటకు ఇచ్చారన్నారు. దీని కోసం మడికొండ మెట్టు రామలింగేశ్వరస్వామి టెంపుల్ సమీపంలో దేవాదాయ శాఖకు సంభందించిన 54 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం రైల్వేకు అప్పచెప్పిందని అన్నారు. ప్రభుత్వాలు నేటికీ కాలయాపన చేస్తున్నాయన్నారు. ఆరు నెలల్లో పనులు ప్రారంభించాల్సి ఉండగా తొమ్మిదేండ్లుగా నిర్లక్ష్యం వహించాయన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయని కొత్త నాటకానికి పూనుకుంటున్నారని ఆరోపించారు. వ్యాగన్ మ్యాను ఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడిన తీరు సరిగా లేదన్నారు. ఎలాంటి జీఓ విడుదల చేయకుండా, బడ్జెట్ కేటాయించకుండా ప్రకటనలు చేయడం సరికాదన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ... తెలంగాణా విభజన చట్టంలో పొందుపర్చిన అంశాలను ప్రభుత్వాలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ... విభజన చట్టంలో పొందుపర్చిన ఏ ఒక్క హామీనైనా నెరవేర్చారా అని అన్నారు. అజాంజాహి మిల్లు, సిర్పూర్ కాగజ్‌నగర్ మిల్లు పోయిందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు నెరవేర్చాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ డాక్టర్ పి రామకష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్‌యాదవ్, అంబేద్కర్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి





నవతెలంగాణ-భూపాలపల్లి

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే జిల్లాలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ ఇల్లందు క్లబ్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ దివాకర్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. జిల్లాలోని అనేక సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరేలా అధికారులు పనిచేయాలని అన్నారు. రైతులకు ఇంకా కొన్ని గ్రామాల్లో రైతు బీమా చేసుకోవడంలో జాప్యం జరుగుతుందని, వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో రైతుబంధు, రైతు బీమా పథకాలపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. ఈ సంవత్సరం తక్కువ మోతాదులో వర్షపాతం ఉండే అవకాశం ఉందని, వ్యవసాయ శాఖ, ఉద్యావన శాఖ సమన్వయంతో ప్రత్యామ్నాయ పంటలు పండించేలా అవగాహన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రైతు బంధు నగదు వేస్తున్నారని, పోడు రైతులకు రైతుబంధు వర్తింప చేస్తున్నారని తెలిపారు. 1001 రకం వరి ధాన్యం ఔటన్ సరిగా ఉండటం లేదని, మిల్లర్లు కొనుగోలు చేయడం లేదని అన్నారు. గత సంవత్సరం అకాల వర్షాలతో దెబ్బ తిన్న పంటలకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించినట్టు తెలిపారు. రైతులను పండ్ల పంటలకు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పామ్ ఆయిల్ పంటలను జిల్లాలో అనుకున్న స్థాయిలో రైతులు పంట వేయడం లేదని ప్రజా ప్రతినిధులు, రైతుబంధు సమితి కమిటీ సభ్యులతో కలసి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గణపురం గ్రావిటీ కెనాల్‌కు నిధులు కేటాయించినా కూడా పనులను ప్రారంభించడానికి ఇరిగేషన్ అధికారులు జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్‌శాఖ అధికారులు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని, వ్యవ సాయ మోటార్లకు కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. భూపాలపల్లి టౌన్‌లో ప్రతి చిన్న గాలి వానకే కరెంట్ నిలిపివేస్తున్నారన్నారని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెల రెండవ విడత పంపిణీ కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంబిస్తామని తెలిపారు. వర్షాకాలంలో గ్రామాల్లో ప్రజలు డెంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని, వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, జెడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, జోరుక సదయ్య, గొర్రె సాగర్, లింగమల్ల శారద, గుడాల అరుణ, జిల్లా అధికారులు, ఎంపీపీలు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీపీసీసీ సభ్యుడు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన యువకులు గాలెంక రాజు, గాలెంక నరేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాగా, పార్టీలో చేరిన వారికి గండ్ర సత్యనారాయణ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజు, నరేష్ మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్తన్న గెలుపు కోసం, రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రేగొండ మండల అధ్యక్షుడు పొనుగోటి వీరబ్రహ్మం, కమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్

పలిమెల మండల మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పలిమెల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ పలిమెల మండల మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. పలిమెల మండలం గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, పంపు ఆపరేటర్లు, డ్రైవర్లు, కారోబార్లు తదితర గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి సీఐటీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి జిమిడ రాజబాబు హాజరై కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కలుగూరి నాగయ్య, ఉపాధ్యక్షులుగా మట్టి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దుర్గం సడవలి, కోశాధికారిగా చెన్నూరి బాపు, సహాయక కార్యద ర్శిగా కేదారి శ్రీనివాసును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్టీ మల్టీపర్పస్ పనివిధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి, డ్రైవర్స్, పంపు ఆపరేటర్స్ అందరికీ రూ.19వేల500 వేతనం ఇవ్వాలని కోరారు. విధుల్లో ఉండగా సిబ్బంది మరణిస్తే రూ.10లక్షల బీమా అందించాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. లేదంటే త్వరలో మండల కేంద్రంలో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

కలెక్టరేట్ ఎదుట పశుమిత్రుల ధర్నా



నవతెలంగాణ-జనగామ

జనగామ పశుమిత్రలకు కనీస వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని తెలంగాణ పసుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. రాపర్తి రాజు హాజరై దీక్ష ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రములో గత ఎనిమిది సంవత్సరాలుగా పశుమిత్ర వర్కర్స్ ప్రభుత్వానికి రైతులకు మధ్య అనిసంధాన కర్తలుగా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాలకు సోకే వ్యాధులకు వైద్యం చేస్తున్న పశుమిత్రలను ప్రభుత్వం వెంటనే కార్మికులుగా గుర్తంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, యూనిఫాం ఇవ్వాలని, మెడికల్ కిట్ ఇవ్వాలని, పశుమిత్రలందరికీ ఏఐ ట్రెనింగ్ ఇవ్వాలని, పశుమిత్రలందరికీ వారి గ్రామ పశు సంపదకు సరిపడా వ్యాక్సిన్ ఇవ్వాలని, పశు మిత్రలకు వేతనం నిర్ణయించి ఇవ్వాలని అప్పటి వరకు పారితోషికం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశుమిత్రల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు గ్రామ స్థాయిలో రైతులకు పశు మిత్రలు అందుబాటులో ఉంటూ పశువులకు సోకే సుమారు పన్నెండు రకాల పశు వ్యాధులు, వైరస్‌లకు గాయాలకు ప్రథమ చికిత్స చేస్తూ రైతుల తలలో నాలుక7ల ఉంటు ప్రభుత్వానికి సేవ చేస్తున్నారని, వీరి న్యాయమైన కోర్కెలను పరిష్కరించకపోవడం సరైంది కాదని, వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లిఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ పశుమిత్రల జిల్లా అధ్యకురాలు ఎండి నాజీయ, జిల్లా కార్యదర్శి కొంగరి మంగ, శ్రావణి, సంధ్య, స్వప్న, అనిత, సంధ్యారాణి, రాజేశ్వరి, రాణి, ఆర్ స్వప్న, శ్యామల, కోమల, స్రవంతి, పద్మ, సరళ, మనీల శ్రీలత రజిత అనూష మంజుల మహేశ్వరి జోష్న రాణి మౌనిక నిర్మల సరళ సునీత లు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ- ములుగు

రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయ ఏఓ విజయ భాస్కర్‌కు వినతిపత్రం అందజేసించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గత రబీ సీజన్‌లో ఐకేపీ ద్వారా గోవిందరావుపేట మండలంలోని సోమలగడ్డ సెంటర్‌లో రైతులకు సంబంధం లేకుండా నాలుగు లారీలు లారీకి 20 క్వింటాళ్ల చొప్పున కటింగ్ చేశారని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతుల అనుమతి లేకుండా ఏ విధంగా మిల్లర్లు కటింగ్ చేస్తారని ప్రశ్నించారు. మిల్లర్లు,ఐకేపీ సెంటర్ నిర్వాహకులు మిలాకత్ అయి దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఉన్నతస్థాయి అధికారులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని అన్నారు. లేదంటే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుండు రామస్వామి, రైతులు నాలి నరసయ్య, తుమ్మరాజు, గుంటూరు రవి, నాగేంద్రం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌టీఓ కార్యాలయం ఎదుట

రిటైర్డ్ ఆల్ పెన్షనర్ల ధర్నా

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మహదేవపూర్ ఎస్‌టిఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్‌టీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కన్వీనర్ బోనాల రాజమౌళి మాట్లాడుతూ... ప్రతి నెల 1వ తేదీన పెన్షన్ చెల్లించాలన్నారు. 2018 వేతన గడువు జూన్ 30తో ముగియనున్నదని, 2023 వేతన సవరణ కమిటీని నియమించి వెంటనే ఐఆర్ ప్రకటించాలన్నారు. పెన్షనర్లకు ప్రత్యేక పారితోషకం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రిటైర్డ్ ఉద్యోగులు కర్ణాకర్‌రావు. దాస్యం వర్ధ కుమారి, రామ్‌రెడ్డి, వరుణ కుమారి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవికి

శ్రీధర్ వర్మ సరైనోడు'

మండల నాయకుల భారీ సమావేశం

నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవికి వత్సవాయి శ్రీధర్‌వర్మ సరైనోడని మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మంపేట పరిధి శ్రీసాయి విద్యానికేతన్ స్కూల్ ఆవరణలో సొసైటీ చైర్మన్ తోట రమేష్, పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ సభ్యుడు రాజమల్ల సుకుమార్ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. మండలంలోని 25 గ్రామపంచాయతీలకు చెందిన సుమారు వెయ్యి మంది పార్టీకి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, ఆదివాసీ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా నాయకుడు కొమురం నర్సయ్య, బీఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్, జీవ వైవిధ్య కమిటీ నాయకులు కర్రి శ్యాంబాబు, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు గొస్కుల లక్ష్మీ, బీఆర్ఎస్ యూత్ మండల కార్యదర్శి గుమ్మల వీరస్వామి, ఎస్టీ సెల్ మండల నాయకుడు మడి శోభన్ మాట్లాడారు. వత్సవాయి శ్రీదర్ వర్మ బీఆర్ఎస్ ఆవిర్భావం-2014 నుండి పార్టీలో చురుకైన పాత్ర పోశించి పార్టీ ఎదుగుదలకు కృషి చేశారని గుర్తు చేశారు. 2014, 19 సాధారణ ఎన్నికల్ పార్టీ అభ్యర్థి అజ్మీరా చందూలాల్ గెలుపు కోసం కృషి చేశారని అన్నారు. ములుగు ఎస్టీ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కి పెద్ద దిక్కుగా ఉన్న జడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి, అధ్యక్షుడు కుసుమ జగదీశ్ అకాల మరణంతో పార్టీని ఆదుకునే ఆస్థాయి నాయకుడు శ్రీధర్ వర్మ అన్నారు. అధిష్టానం గుర్తించి పార్టీ నాయకుల కార్యకర్తల అభీష్టం మేరకు శ్రీధర్ వర్మను జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని డిమాండ్ చేశారు. పార్టీ పగ్గాలను ఆయనకు అప్పగిస్తే వచ్చే సాధారణ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలుపు సునాయాసమవుతుందని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు యడ్లపల్లి నర్సింహారావు, పోలిన హరిబాబు, నిమ్మగడ్డ ప్రవీణ్, తుక్కాని శ్రీనివాస్, మంచాల నాగేందర్, చదలవాడ సాంబశివరావు, ఎగ్గడి అర్జున్, కాటూరి సుగుణ, మడి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం.. రూ.6లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధమైన సంఘటన భూపాలపల్లి మున్సిపాలిటీ కాసింపల్లిలోని 12వ వార్డులో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు పెసరు కనకయ్య తెలిపిన వివరాల ప్రకారం కనకయ్య కుటుంబ సభ్యులంతా వ్యవసాయ పనులకు వెళ్లారు. ఈ క్రమంలో ఇంటిలోని విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు ఒకదానికొకటి అంటుకొని షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంటిలో ఉన్న వస్తువులు ఫ్రిడ్జ్, టీవీ, బెడ్లు, రూ.2 లక్షల నగదు, 5 తులాల బంగారం పూర్తిగా కాలిపోయాయి. మొత్తంగా రూ. 6 లక్షల నష్టం వాటిల్లిందని బాధితులు పెసరు కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, భూపాలపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దగ్ధమైన ఇంటిని పరిశీలించారు.

పోటీల్లో తాడిచెర్ల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మల్హర్‌రావు



భారతీయ రిజర్వ్ బ్యాంక్(హైదరాబాద్) ఆధ్వర్యంలో ఆర్థిక సమీకృత, అభివృద్ధి విభాగం ఆర్థిక అక్షరాస్యతపై భూపాలపల్లి జిల్లాలో పాఠశాల విద్యార్థులకు అఖిల భారతీయ క్విజ్ -2023 పోటీలు నిర్వహించారు. మండల కేంద్రమైన తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు మేనం నవ్య, బండి అక్షిత ద్వితీయ బహుమతి కింద రూ. 7500 నగదు బహుమతి గెలుచుకున్నారు. సదరు విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనపర్తి కుమారస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు వివరాలు పంపాలి : జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

ఆగస్టు-5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు వారి వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో అంకిత్, ఓఎస్‌డి అశోక్ కుమార్, జెడ్పీటీసీ పాయం రమణ, హరిబాబుతో కలిసి ఇంటింటా ఇన్నోవేటర్ 2023కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఆవిష్కరణలలో ఔత్సాహికులు ప్రతిభ చాటేందుకు 5 సంవత్సరాలుగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ రంగ , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు తదితర వాటిపై ఆవిష్కరణలు అంగీకరించబడతాయని తెలిపారు. ఆవిష్కరణకు సంబంధించిన 6 వాఖ్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు ఫొటోలు, ఆవిష్కర్త చిరునామా వివరాలు 9100678543 నెంబర్‌కు వాట్సాప్ చేయాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరించడానికి ఆగస్ట్ 5 చివరి గడువు అన్నారు. మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రమాదేవి, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయభాస్కర్, ఐటీడీఏ డీడీ పోచం, డీపీఆర్ఓ రఫిక్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, టీఎస్ఐసీ కోఆర్డినేటర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆర్థిక విలువలు తెలుసుకోవాలి

జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులు ఆర్థిక విలువలు తెలుసుకోవాలని,పొదుపు చిన్నానాటి నుండే అలవాటు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ముద్దమల్ల రాజేందర్ అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆర్థిక సమీకృత, అభివృద్ధి విభాగం వారు పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అఖిల భారతీయ క్విజ్ -2023 సర్టిఫికెట్స్ ప్రధానోత్సవ సమావేశం జరిగింది. రాజేందర్ హాజరై మాట్లాడుతూ క్విజ్ పోటీలో పాల్గొని మొదటి స్థానంలో గెలుపొందిన ఘన్‌పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు రూ.10వేలు, రెండవ స్థానం తాడిచర్ల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు రూ.7500, మూడో స్థానం మహదేవపూర్ జడ్పిహెచ్ఎస్ బాలురు విద్యార్థులకు రూ.5000 ప్రైజ్ మనీ అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఆర్బిఐ మేనేజర్ అనియా సంగ్మా మాట్లాడుతూ.. మొదటి స్థానం గెలుపొందిన విద్యార్థులు ఈనెల 8న హైదరాబాద్‌లో నిర్వహించే క్విజ్ పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ సెక్టోరల్ ఆఫీసర్ దుప్పటి రాజగోపాల్, డీసీఈబీ అసిస్టెంట్ కార్యదర్శి శనిగరపు భద్రయ్య, ఎస్బీఐ మేనేజర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డీఎల్పీఓ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామపంచాయతీ కార్యాలయంను మంగళవారం డీఎల్పీఓ సుధీర్ కుమార్ తనిఖీ చేశారు. అనంతరం ఎస్టి కాలనీ పాఠశాల మెగాపార్క్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. ఆయన వెంట సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, కార్యదర్శి అంజలి, కారోబార్ రాజమౌళి ఉన్నారు.

తాడిచర్ల ఓసీపిని తనిఖీ చేసిన అధికారి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1ను మంగళవారం ప్రొఫెసర్ వసంత్ కుమార్ పుష్టితోపాటు టీఎస్ జెన్కో జనరల్ మేనేజర్ పతంగి మోహన్‌రావు, ఎస్సీ శ్రీనివాస్, జమీల్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మైన్‌లో ఉన్న ప్లాంటేషన్, బండ్, సెటిలింగ్ పాండ్స్, ఈటిపి, ఎస్‌టిపి తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఏఎమ్మార్ ప్రెసిడెంట్ శ్రీధర్, మైన్ ఆపరేషన్ ఇంచార్జ్ చంద్రమౌళి, మేనేజరు శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, పిట్ ఇంజనీర్ కిషన్ పాల్గొన్నారు.

మద్దులపల్లిలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం పరిధి మద్దులపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ కోర్సాల సునీత, డాక్టర్ జగదీష్, ఉపసర్పంచ్ నిట్టూరి సుజాత,హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఏఎన్ఎం విజయ, అంగన్వాడీ వర్కర్ ఉమా, ఆశా వర్కర్స్ సంధ్య, స్వరూప, దేవేంద్ర, జరీనా, అంగన్వాడి టీచర్లు సుచరిత శ్రీకల పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు

అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సూరారం గ్రామంలో సిక్కిల్ సెల్ ఎనిమియా కార్యక్రమం నిర్వహించారు. సూరారం ప్రభుత్వ పాఠశాలలోని బాల బాలికల రక్త నమూనాలు సేకరించి సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు చేశారు. హెల్త్ సూపర్వైజర్ మసుక్ అలీ, ఏఎన్ఎంలు కనకదుర్గ శైలజ, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-టేకుమట్ల

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ ప్రియాంక అన్నారు. మండలంలోని రామకిష్టాపూర్ టి గ్రామంలో మంగళవారం వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి ఆదేశానుశారం డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో సర్పంచ్ గునిగంటి మహేందర్ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 89 మందిని ఉచితంగా పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ముగ్గురి రక్త నమూనాలు సేకరించినట్లు డాక్టర్ తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైస్ ఎంపీపీ ఐలయ్య, హెల్త్ సూపర్వైజర్ సంగీత రాణి, హెల్త్ అసిస్టెంట్ కష్టారెడ్డి, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్త సుజాత, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక పోటీలు

ఎంఈఓ యాప సాంబయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల విద్యాశాఖ అధికారి యాప సాంబయ్య ఆధ్వర్యంలో స్పోర్ట్స్ స్కూల్‌లో 4, 5వ తరగతుల్లో ప్రవేశానికి మంగళవారం ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఎంపికకు హాజరైన వారికి పరుగు, ఎత్తు, బరువు, ఆధారంగా ఎంపికలు నిర్వహించినట్లు ఎంఈఓ తెలిపారు. మొత్తం 60 మంది బాలికలు, 25 మంది బాలురు పాల్గొన్నారు. వారిలో 20 మంది బాలురు, 20 మంది బాలికలను ఎంపిక చేసి జిల్లా స్పోర్ట్స్ స్కూల్‌కు పంపినట్లు తెలిపారు. మండలఎస్ఎల్ఎన్ మోడల్ ఆఫీసర్ రేగా కేశవరావు, ప్రధానోపాధ్యాయులు పద్మ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మానేశ్వర్‌రావు, పీడీలు మదన్మోహన్, లక్ష్మీ నారాయణ, సమ్మయ్య సతీష్, సునిత, మనోహర్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట నెత్తుటి తిలకమే దొడ్డి కొమురయ్య అమరత్వం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



సాయుధ పోరాట నెత్తుటి తిలకమే దొడ్డి కొమురయ్య అమరత్వం అని, కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయా లని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపు నిచ్చారు. మంగళవారం దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో అమరుడైన దొడ్డి కొమురయ్య 1946 జూలై 4న కడవెండి గ్రామంలో జరిగిన ఆనాటి రమణ తండా తెలంగాణ ప్రజల జీవితాన్ని మార్చి వేసిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన వీరులు దొడ్డి కొమరయ్యతోపాటు భీమిరెడ్డి నరసింహారెడ్డి ,మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, రావి నారాయణరెడ్డి ,పుచ్చలపల్లి సుందరయ్య, షేక్ బందంగి అనేకమంది వీరులు ప్రాణాలు అర్పించారన్నారు. ఫలితంగా 10 లక్షల ఎకరాల భూములు పేద ప్రజలకు పంచారని గుర్తు చేశారు. పదివేల గ్రామాల్ని విముక్తి చేశారని, నాలుగువేల మంది వీరులు ప్రాణాలర్పించారని అన్నారు. నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందన్నారు. తెలంగాణ గడ్డమీద మనువాద సిద్ధాంతాన్ని ప్రవేశపెడుతోందని, రాజ్యాంగానికి తూట్లు పెట్టి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ తీసుకురావాలని కుట్ర పన్నుతోందని ఆరోపించారు. నేటి యువత, కార్మికులు ,కర్షకులు, విద్యార్థి, మేధావులు సకల జనులు బీజేపీ విధా నాల్ని ఎండగట్టాలని అన్నారు. కమ్యూనిస్టు కార్య కర్తలు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపుని చ్చారు. పార్టీ నాయకులు వెలిశెట్టి రాజయ్య, సకినాల మల్లయ్య, మేకల మహేందర్ ,చౌదర్ రాజయ్య, గోలి శ్రీనివాసరెడ్డి ,సురేష్, నరేష్, రవికుమార్ ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు కొనసాగించాలి

బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి లక్ష్మణ్

నవతెలంగాణ- ములుగు



దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి ఎస్ లక్ష్మణ్ తెలిపారు. స్థానిక సంక్షేమ భవన్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ విప్లవోద్యమ జ్వాలా దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం అవడానికి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నిరంతరం ఉద్యమం కొనసాగించిన మహోన్నతమైన వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగ శాఖ అధికారులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి : ఎంపీపీ

ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల



అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముందుగా ఎంపీటీసీ ల పదవీ కాలం నాలుగేళ్లు పూర్తైన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. వర్షాకాలం ప్రారంభమైనందున విద్యుత్ పెండింగ్ సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ ఆదేశించారు. బావు సింగ్‌పల్లిలో చెంచులకు కేటాయించిన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని సర్పంచ్ దామరపోయిన నారాయణరావు సభ దృష్టికి తీసుకువచ్చారు. పలుమార్లు కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ రెవెన్యూ శాఖ అధికారులు నివేదిక ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన తాసిల్దార్ సుమన్ త్వరలో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సి), గ్రామ నిరుపేదలకు కార్పొరేషన్ నుండి నివేశన స్థలాలు పంపిణీ చేసినప్పటికీ పట్టేదారు, భూమిని ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఎంపీటీసీ అనిల్ తెలిపారు. కాగా ఆ వివరాలను తనకు పూర్తిస్థాయిలో అందించాలని తహసీల్దార్ కోరారు. నవాబుపేట రెవెన్యూ శివారు ఆంజనేయ జిన్నింగ్ మిల్ యజమాని తాను కొనుగోలు చేసిన భూమికన్నా అదనంగా 25 గుంటల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధు వంశీకృష్ణ అన్నారు. రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ భూమిని గుర్తిస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఎంపీడీవో రామయ్య, ఏఈలు రవికుమార్, అనిల్,చంద్రశేఖర్,దిలీప్ కుమార్, ఎంఈఓ రఘుపతి, సూపర్వైజర్ జయ ప్రద, ఏపీవో హలీం, ఏఈఓలు రమణ, సూపరింటెండెంట్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

మండల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్తు,ఇరిగేషన్, విద్య, పలు సమస్యలు పరిష్కరించాలని జెడ్పిటిసి గొర్రె సాగర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం భూపాలపల్లి జిల్లాలో జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన విన్నవించారు. భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లారు. కాగు వారు సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వారికి, బీఆర్ఎస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



భారతీయ రిజర్వ్ బ్యాంకు హైదరాబాద్ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత అనే అంశం పై అఖిలభారత క్విజ్ జిల్లా స్థాయి పోటీలను మంగళవారం ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. చల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు డి. కారుణ్య, పీ. వైశాలి ప్రథమ స్థానంలో నిలవగా రూ.10000 నగదు బహుమతిని ములుగు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అందజేయనున్నారు. సదరు విద్యార్థులు ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో పాల్గొననున్నారని ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను, గైడ్ టీచర్ ఎస్ మురళీధర్‌ను అభినందించినారు.

సివిల్ సప్లై కార్పొరేషన్ నుంచే జీతాలు ఇవ్వాలి

టీఎస్ సివిల్ సప్లై అవుట్‌సోర్సింగ్ అసోసియేషన్

నవతెలంగాణ- ములుగు



ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు రద్దు చేసి సివిల్ సప్లై కార్పొరేషన్ నుండి నేరుగా జీతాలు ఇవ్వాలని ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ ములుగు జిల్లా ప్రెసిడెంట్ గాలి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ నంపెల్లి రాకేష్ సెక్రటరీ అల్లబోయిన అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ పి రాములుకు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. గ్రేడ్ 3 కింద, అటెండర్లకు క్లాస్ 4కింద పరిగణిస్తూ ప్రాథమికస్థాయి జీతాలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ కూడా కార్పొరేషన్ ద్వారానే ఇవ్వాలన్నారు. ఎంప్లాయి ఐడీ కార్డ్, ఉద్యోగ భద్రత కల్పిస్తూ, హెల్త్, జీవిత బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కన్వేయన్స్ అలవెన్సు (సిఎ) పెంచాలని, ఇతర జిల్లా ఉద్యోగులకు సొంత జిల్లాల్లో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని అన్నారు. వారి సేవలు గుర్తించి ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కే విజేందర్, ఎండి తాహెర్ అలీ. ఇ రాజు, ఐ సంతోష్ కుమార్, ఏ నరేష్, ఏ రాహుల్, సిహెచ్ లక్ష్మయ్య. ఆర్ లెనిన్ రెడ్డి, కె కర్ణాకర్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు



పంచాయతీ కార్మికుల కనీస వేతనాల పెంపు, పర్మనెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 6 నుండి చేపట్టనున్న గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె పోస్టర్‌లను జిల్లా కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మెన్ రత్నం రాజేందర్, జెఏసీ కో కన్వీనర్ షీలామంతుల జితేంద్ర చారీ పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత లేకుండా, వేతనాలు ప్రతి నెల చెల్లించకుండా, రెండు మూడు నెలలు పెండింగ్ లో పెడుతున్నారని అన్నారు. జీవో60 ప్రకారం క్యాటగిరిల వారీగా వేతనాలు పెంచాలని, 30 శాతం పిఆర్సి పెంపు అమలు చేయాలని అన్నారు. పీఎఫ్ ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదవశాస్తు మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, పీఎఫ్, ఈఎస్ఐ అందించాలని అన్నారు. జీవో 51 సవరిం కేటగిరీల వారీగా పనులు కొనసాగించాలని అన్నారు. కారోబార్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ యూనియన్ నాయకులు బూడిమే సదయ్య భాస్కర్, కళ్యాణ్, రవి, సారయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు....

దేవాలయంలో పారిశుధ్య పనులు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పోచమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ఆలయ పునర్నిర్మాణం, ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో నీరు నిల్వకుండా మట్టి పోశారు.

కేవీపీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలం నాగారం గ్రామంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్కూరి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మద్దెల చిరంజీవి, చిలుక శేఖర్‌తోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం పాటుపడాలన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో మంగళవారం గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవి బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించారు.

మేము సైతం....

నవతెలంగాణ-కాటారం

నేర నియంత్రణ కోసం మేముసైతం అంటూ కాటారం ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ తరపున సీసీ కెమెరాల ఏర్పాటుకు చేయూతగా రూ.30 వేలు సీఐ పి రంజిత్ రావుకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 తమాషా రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గట్టు సమ్మయ్య, అల్లాడి చంద్రమౌళి, జక్కుల అజయ్ పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధి పాతపల్లి చంద్రుకు రూ 13.500 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. మంగళవారం ఎంపీపీ మల్హర్ రావు, వైస్ ఎంపీపీ ఐడితేల స్వరూప రాజయ్య, ఎంపీటీసీ స్వరూప, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్ లబ్ధిదారుకు అందజేశారు.

ముగిసిన సదరన్ క్యాంప్

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన సదరన్ క్యాంపు ప్రశాంతంగా ముగిసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న 74 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్, బీపీఎం రవి తెలిపారు. ఆర్తోకు సంబంధించి 50 మంది దరఖాస్తు చేసుకోగా 20 మంది హాజరైనట్లు తెలిపారు. ఈఎన్టీకి సంబంధించి 20 మందికి, ఎమ్ఐఎమ్ఆర్ కు సంబంధించి 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వారి వైకల్యం ఆధారంగా సదరం ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. వైద్యులు చందు నాయక్, రాజునాయక్, అభిషేక్, విజయ, ఏపీఎంలు మంజుల, ప్రకాష్, తిరుపతి, శ్రీనివాస్, రాజయ్య, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ మండల అధ్యక్షులుగా అశోక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడుగా తాడిచెర్ల గ్రామానికి చెందిన కుక్కడపు అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు కత్తి సంపత్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ జీపీ పరిధి నాగులమ్మ ఆవరణలో మండల స్థాయి గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్ల రాజు,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు దొడ్ల అశోక్, జిల్లా చైర్మన్ లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, సహాయ కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్, ఈసి మెంబర్ శ్రీనాత్, సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం పరిశీలించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. అనంతరం డిజిటల్ తరగతులను పర్యవేక్షించారు. అనంతరం మన ఊరు-మనబడి కార్యక్రమాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ క్లాస్ రూమ్‌ల ఉపయోగం, విద్యా భోదన, ఉపాధ్యాయుల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ లకావత్ రాజేష్‌కుమార్ ఉన్నారు.

మొక్కలు నాటేందుకు మార్కింగ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ నిధులతో హరితహారం కింద బ్లాక్ ప్లాంటేషన్ పద్ధతిలో మొక్కలు నాటేందుకు ఇరిగేషన్ శాఖకు చెందిన ప్రభుత్వ భూమిలో మంగళవారం మార్కింగ్ ఇచ్చారు. ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్ మధుకర్, ఫీల్డ్ అసిస్టెంట్ వనిత శంకర్ వెంకటేష్ పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి ప్రధాన రహదారిపై ఎస్సై మ్యాక అభినవ్ మంగళవారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు లైసెన్స్ , వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు.

బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా బొడ్డు రాజబాబు

నవతెలంగాణ- కాటారం

బీఆర్ఎస్ కాటారం మండలం అధికార ప్రతినిధిగా కాటారం గ్రామానికి చెందిన బొడ్డు రాజబాబు నియామకమయ్యారు. జెడ్పీ చైర్మన్లు మధుకర్, జక్కు శ్రీహర్షినిరాకేష్, మండల అధ్యక్షులు తోట జనార్ధన్ నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని రాజబాబు అన్నారు. రైతు సమన్వయ సమితి కాటారం కన్వీనర్ కుడుదుల రాజబాపు, ఎంపీటీసీ బాసాని రవి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగ్ ఛాలెంజ్ 2023 పేరిట 31 మంది విద్యార్థులకు మంగళవారం ఎస్సై చంద్రగిరి శ్రీనివాస్ స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం దాతలు ముందుకు వస్తున్నారని చాలెంజ్ రైజర్ సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ మనోహర్ పేర్కొన్నారు. సర్పంచ్ గుండెపు రమేష్, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, స్వచ్ఛంద సేవ సభ్యులు కొట్టే సతీష్, సుమన్, బాలరాజు, తిరుపతి, రాజశేఖర్, దుర్గారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చేనేత కార్మికులకు అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలల కేంద్రంలోని తసర్ కాలనీలో మంగళవారం చేనేత కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ శాఖ జిల్లా డీఎం వెంకటేష్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులు వృత్తిపరంగా నైపుణ్యాన్ని నేర్చుకొని ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. అధికారులు రాజేష్, సునీత, సుమలత సంఘం అధ్యక్షులు బాపు, సంఘం సభ్యులు పాల్గొన్నారు

కొమురయ్య ఆశయాలు కొనసాగించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని కురుమ సంఘం జిల్లా నాయకులు కోరే సుధాకర్ అన్నారు. దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు నీల రమేష్ కురుమ, ఇండ్ల రవి, కడారి నవీన్ , జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు చేవూరి ఓదెలు, ఒగ్గు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉడత మల్లయ్య, వికలాంగుల సంఘం నాయకులు మల్లన్న, భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తోట ఓదేలు, కరివేద మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా



నవతెలంగాణ-కాశిబుగ్గ

19వ డివిజన్‌ను అన్నివిధాల అభివృద్ధిపరిచి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ అన్నారు. మంగళవారం 19వ డివిజన్‌లో రూ.70 లక్షలతో నిర్మిస్తున్న ఏకలవ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే నరేందర్ తన నిధుల నుండి రూ.4 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవర ప్రసాద్, పల్లకొండ హరికుమార్, వేముల నాగరాజు, పద్మ గంగాధర్, జంగాలపల్లి రాజు, గణిపాక సుధాకర్, దుగ్యాల రాము, శ్రీనివాస్, సూరయ్య, తేజ, రంజిత్, వేణు,కృష్ణ, సందీప్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన కళ్లెపు శ్రీనివాస్‌కు మంజూరైన రూ.1.50లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వీఎన్ఆర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కు లబ్ధిదారుడికి మంజూరీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట కళ్లెపు మురళి తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో భూ పోరాటాలు ఉధృతం







హనుమకొండ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు నిజాం నిరంకుశ పాలనపై పోరాటం చేసిన దొడ్డి కొమరయ్య ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ అన్నారు. మంగళవారం దొడ్డి కొమరయ్య 77 వ వర్ధంతి సందర్భంగా 31 వ డివిజన్ జ్యోతిరావు పూలేనగర్ వీరనారి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం లో రజక వతిదారుల సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి కంచర్ల కుమరస్వామి అధ్యక్షతన దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనను ఎదురొడ్డిన తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య అని ప్రశంసించారు. ఆయన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, వెట్టి చాకిరీ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటంలో ధైర్యంగా ఎదుర్కొని పోరాటం చేసి 1946 జూలై 4న తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య తెలాంగాణ విప్లవం లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆయన స్ఫూర్తితో పేద బడుగు బలహీన వర్గాల కోసం అందరూ ఐక్యంగా పోరాడలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల కుంట్ల యకయ్య, రాజక్క, భారతి, స్రవంతి నరేష్ ప్రవళిక సౌజన్య రేణుక లాఫిఫా బేగం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో న్యూ శాయంపేటలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేల్పుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకలి విముక్తి కోసం ఇందులో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం జరిపి ఆ పోరాటంలో కొమురయ్య అసువులు బాశారని పేర్కొన్నారు.పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని నేడు గొర్ల కాపరులు సమస్యలపై పోరాటాలు నిర్వహించి పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సల్లపోషాలు దోమల చేరాలు, కాశబోయిన రాజేష్, నన్నే వేణు, అశోక్ మామిళ్ళ కిరణ్ ,మామిళ్ళ రమేష్, జిల్లా రాజు, సల్ల రంజిత్, చల్ల రాజు, మహేష్ సల్లసారంగం సంపత్ వేల్పుల రంజిత్ కాశబోయిన కుమారస్వామి, ఐలయ్య, పిండిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : తెలంగాణ రైతాంగ సాయుధ భూ పోరాటంలో ఎలాగైతే కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజలకు భూమి దక్కేలాగా పోరాటం చేసిందో అదే విధంగా దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పేద ప్రజల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్యచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, మస్క సుధీర్, తాళ్లపల్లి రాయల, విక్టోరియా, దివ్య, పద్మ సత్యం, వెంకటాద్రి, యాకూబ్, మల్లారెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలం ఓగులపూర్‌లోని భూ పోరాటకేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కొట్టేపాక రవి పేద ప్రజలకు కర్త ,కర్మ ,క్రియ దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఒక ప్రత్యేక పాత్ర పోషించిన ఘనత కేవలం దొడ్డి కొమురయ్యకే దక్కుతుందని అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం అందరికీ విద్యా ,వైద్యం ,న్యాయం ,ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ఉపాధి మార్గాలు మానవవనరులు ఉపయోగించుకొని దేశ అభివద్ధి కోసం దొడ్డి కొమరయ్య చైతన్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అంబి సాంబయ్య ,దండు భాస్కర్ ,రాజేష్ ,ప్రమీల, వేల్పుల అఖిల ,శివకుమార్ ,కష్ణ ,అరుణకుమారి సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, తొలి భూ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో గుడిసె వాసుల ఇండ్ల స్థలాలను సాధిస్తామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 633 లో గుడిసెల ప్రాంతంలో మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్, మారపల్లి క్రాంతి కుమార్, రమాదేవి, సుమన్, ప్రసాద్, సంపత్, రాజేందర్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య చరిత్ర పాఠ్యాంశంలో చేర్చాలి

కాజీపేట : తెలంగాణ రైతంగ సాయుధ పోరాట తొలిఅమరుడు దొడ్డి కొమరయ్య జీవితచరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని, జిల్లాకేంద్రంలో దొడ్డి కొమరయ్య స్మారక భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడ బోయిన లింగయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కడిపికొండ బ్రిడ్జి సెంటర్ నందు నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాడబోయిన లింగయ్య హాజరై కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాపూజీ నగర్ నుండి ఖమ్మం హైవేకు గల రోడ్డు మార్గానికి దొడ్డి కొమురయ్య మార్గంగా బోర్డును ప్రారంభించారు. పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని రాబోయే కాలంలో గొర్లకాపరసమస్యల కోసం ఐక్య పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల కార్యదర్శి తొట్టి మల్లేశం మండల, నాయకులు దొంగల కుమార్,పంకెర్ల కుమారస్వామి, కుమార్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ, జిల్లానాయకులు జంపాల రమేష్‌లు పాల్గొన్నారు.

ఐనవోలు : ఎన్నో ఆశలు, హామీలు ఇచ్చి అధికారమ్లోకి వచ్చి మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని ముల్కలగూడెం సర్పంచ్, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు ప్రజలకు పిలుపుని చ్చారు. మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతిని జీఎంపీఎస్, ఏఐకేఎస్ ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు పిడుగు దయాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి బండి పర్వతాలు ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణలోని బానీస బతుకుల విముక్తి కోసం నిజాం సర్కార్ తొత్తులుగా ఉన్నగడిలపాలనను ఎదిరించి సాయూదపోరాటంలో తొలి అమరుడు దొడ్డికొమురయ్య అన్నారు. నైజాం అల్లరి మూకలు, విసునూర్ తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతారగ దొడ్డి కొమురయ్య నిలిచారన్నారు.

ఆయన రగులించిన స్ఫూర్తితో అప్పటి ప్రజలు గడిలను బద్దలుకొట్టి దొరలను తరిమికొట్టి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంచారన్నారు.

ఎన్నో ఆశలతో సాదించుకున్న తెలంగాణ రాష్ట్రం లో మళ్లీ అదే దొరలు అదికారం లోకి వచ్చి పంచిన భూములను లక్షలాది ఎకరాలను పేదల నుంచి లక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కేంద్రం లో అధికారమ్లొ ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదల కడుపులు కొడుతూ కార్పోరేట్లకు దేశ సంపదను దొచిపెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల వ్యతిరేక ప్రభుత్వాలపై తెలంగాణ సాయూద పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ సంఘం జిల్లా నాయకులు రాజారపు రాజు మాట్లాడుతూ గొర్రెల పంపిణీ కాకుండా నగదుబదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న గొల్ల కురుమలను ఆర్ధికంగా ఆదుకోవడం తో పాటు రాజకీయాలలో సమూచిత స్తానాన్ని వచ్చే ఎన్నికలలో అన్నీ పార్టీ లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఏ పార్టీ అయిన యాదవులను చిన్నచూపు చూస్తే ఆ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల కార్యదర్శి నల్కబెట్ట చిన్న రాజు, జిల్లా కమిటీ సభ్యులు నాయిని శ్రీకాంత్, పిడుగు కొమురయ్య, ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు మడిగె నాగరాజు, నాయకులు గుండేకారి బాబురావు, సంగి శ్రీను, ముటిక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ



మధ్యాహ్న భోజనపథకంకార్మికులకు రూ.2వేలు పెంచుతూ సీఎం చేసిన ప్రకటన 18నెలలు గడిచినా అమలు చేయడం లేదని నిరసిస్తూ మూడురోజుల పాటు జరిగే టోకెన్ సమ్మెలో మధ్యాహ్న భోజనకార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రజిత పిలుపునిచ్చారు. మంగళవారం డీఈవో కార్యాలయంలోని సూపరింటెంట్ కు మూడు రోజుల టోకెన్ సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేతనాలకు సంబంధించిన జీఓఎంఎస్ నెం.8విడుదల చేసినప్పటికీ ఆజీఓలో నిర్దిష్టంగా ఎప్పటి నుండి జీఓ అమలు చేస్తారో స్పష్టత లేదని దీనితో కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినప్పటి నుండి నేటి వరకు ఎరియర్స్‌తోసహా చెల్లించాలని పెండింగ్లో ఉన్న 6నెలల బిల్లులను తక్షణం ఇవ్వాలని గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని లేదా ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన నిర్వహణకు పెరుగుతున్న ధరలకనుగుణంగా బడ్జెట్ కేటాయింపులే తక్కువ ఉన్నాయని అవి కూడా నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని దీంతో కార్మికులు అప్పులు చేసి వంట చేయడంతో అప్పులపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులందరూ టోకెన్ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ప్రేమలత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ : దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని కాంగ్రెస్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల ముఖ్య నాయకులు చిప్ప ఈశ్వర్, గంధం బుచ్చి రాములు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎల్లయ్యగూడెంకు చెందిన యాదవసంఘం మండలనాయకులు కర్రె పెద్ద ఐలయ్య, కర్రె చిన్న ఐలయ్య అనుచరులతో బిఆర్ఎస్ కి సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాధవ రెడ్డి మాట్లాడుతూ, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దున్నారు. నమ్ముకున్న కార్యకర్తలకు ఏఆపద వచ్చిన అండగా ఉంటా మని భరోసానిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రతికార్యకర్త కృషి చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుల్ని మోసం చేసిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకి ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయలేదని,ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్తితి లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఇలాంటి ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్‌లను సీజ్ చేయాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్‌బి నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ ఎంఈఓ విజయ్ కుమార్‌కి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి జిల్లా నాయకులు రోహిత్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా అనధికారికంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తు విద్యార్థుల నుండి ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు నెల గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అయన విమర్శించారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహిస్న్,సాజిద్‌లు పాల్గొన్నారు.

నామమాత్రంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య

నవతెలంగాణ-సుబేదారి



దొడ్డి కొమురయ్య వర్ధంతిని నామమాత్రంగా నిర్వహించారని జీఎంపీఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం, ఇతర సంఘాల ఎన్నో పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దొడ్డి కొమరయ్య జయంతి, వర్ధంతిలను జరపాలని నిర్ణయించింది. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాస్యం వినయభాస్కర్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్న కార్యక్రమంలో కనీసం బ్యానర్ కూడా పెట్టకుండా జిల్లా అధికారులు తూతూ మంత్రంగా నిర్లక్ష్యంగా అంటీముట్టనట్టుగా వర్ధంతి సభ జరిపారన్నారు. అలాగే ఆయన చిత్రపటం మీద తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు అని కూడా రాయకుండా అతని చిత్రపట ఫ్లెక్సీ కొట్టించారని ఈ వర్ధంతి జరపడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రజలను చైతన్యవంతం చేసి నైజాం రజాకార్లకు, భూస్వాములకు ప్రజలపై అఘాయిత్యాలు చేస్తూ రౌడీలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం జరిపి తెలంగాణ సాయుధ పోరాటంలో మొట్టమొదటిసారిగా అమరుడైన దొడ్డి కొమరయ్య అమరవీరుని వర్ధంతిని అధికారులు ఇంత నిర్లక్ష్యంగా పట్టీపట్టనట్టుగా వ్యవహరించి జరపడం సరైందికాదని వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈనెల 6 నుంచి జీపి కార్మికుల సమ్మె బాట

నవతెలంగాణ-నెక్కొండ

కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారమే లక్ష్యం గ్రామపంచాయతీ కార్మికులు ఈ నెల 6 నుంచి సమ్మె బాట పట్టనున్నారు. ఈనెల 6నుంచి గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టనున్న సమ్మె పోస్టర్లు గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్యా నరేష్ ఆధ్వర్యంలో యూనియన్ రాష్ట్ర జెఏసి కన్వీనర్ వెంకటయ్య, కార్మికులు సమ్మె పోస్టర్లు ఆవిష్కరించారు. చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలోని కార్మికుల సమస్యల పరిష్కారం, సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం పిఆర్సిలో నిర్ణయించిన ప్రకారం రూ.19 వేలు వేతనంగా చెల్లించాలన్నారు. కారోబారలను బిల్ కలెక్టర్ గా, సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నిటిని యధావిధిగా కొనసాగించాలన్నారు. విధుల్లో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలన్నారు. సీఎం జులై 5 పరిష్కారం చూపక పోతే 6 నుండి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె వెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో గోపి, వెంకన్న ,మౌనిక, మండల ఉపాధ్యక్షులు ఇదునూరి సాయిల్లు, మదార్పు రాజ్ను కష్ణ, హేమలత ,శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి ఎవరైనా గులాబి జెండా ఎగరాలి : ఎమ్మెల్సీ కడియం

అధిష్టానం బలపరిస్తే పోటీ చేస్తా... ప్రజలకు మచ్చతెచ్చే రాజకీయం నాకు రాదు

నవతెలంగాణ-వేలేరు

అభ్యర్థి ఎవరైనా అధిష్టానానికి కట్టుబడి ఉంటానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంగళవారం వేలేరులో అన్నారు. రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివద్ధి కేవలం బీఆర్ఎస్ రాష్ట్రప్రభుత్వం ద్వారానే సాధ్యమౌతుందన్నారు. దేశంలోఎక్కడా లేనివిధంగా అద్భుతమైన పథకాలు, అభివద్ధి తెలంగాణలో మాత్రమే జరుగుతున్నాయని అది బీఆర్ఎస్‌తోనెసాధ్యమన్నారు. స్టేషన్‌ఘనపూర్‌లో ఎదురు లేకుండా ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పాటు పడాలని, అధిష్టానం బలపరిస్తే తప్పక పోటీ చేస్తాననీ అన్నారు. మా నాయకుడు కడియం అని ప్రతీ ఒక్కరూ గర్వకరంగా చెప్పుకునే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. లాలుచీలు, వెకిలి చేష్టలు, పనిచేస్తానని చెప్పి డబ్బులు దన్ను కోవడం వంటివి నాకు పడవని ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇప్పటికే నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు వేలేరు గ్రామం మండలంగా అవతరించక ముందు నుండే వేలేరుకి అనేక అభివద్ధి పనులు శంకుస్థాపన చేసి పనులు పూర్తి చేశానని గుర్తుచేశారు. వేలేరు రెడ్డి భవన నిర్మాణ పనుల కోసం రూ.10 లక్షలు రెండుదఫాలుగా నిధులు విడుదల చేస్తున్నట్లు అంతేకాకుండా ఉప్పరపల్లెలో కమిటీ హాల్ నిర్మాణం కోసం త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాయిత మాధవరెడ్డి, మల్లికుదుర్ల సర్పంచ్ గోదేల రాజిరెడ్డి, వేలేరు మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్, రెడ్డి కులసంఘాల పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేయూలో పరిపాలన బలోపేతానికి కృషి : వీసీ టీ.రమేష్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

విశ్వవిద్యాలయ పరిపాలనను బలోపేతం చేద్దామని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో అధికారులకు నూతన పరిపాలన పదవులు ఉత్తర్వులు అందచేస్తూ మాట్లాడారు. నూతనంగా సోషల్‌సైన్సు విభాగాల డీన్ గా ఆచార్య టి.మనోహర్, అభివృద్ధి అధికారిగా రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, హాస్టల్ డైరెక్టర్‌గా జంతుశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య వై వెంకయ్య, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి గా గణిత శాస్త్ర విభాగ సహా ఆచార్యులు డాక్టర్ తిరుమలదేవి, ఆంగ్ల విభాగ విభాగాధిపతిగా డాక్టర్ బి.దీపాజ్యోతి, విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, మహబూబాబాద్, భుపాలపల్లి పీజీ కళాశాలల ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా కంప్యూటర్ సైన్స్ విభాగ సహా ఆచార్యులు డాక్టర్ బి.మంజుల, ఎస్సీ,ఎస్టీసెల్, అంబేద్కర్ స్టడీస్, ఎస్సీ,ఎస్టీ రేమిడియాల్ కోచింగ్ సెల్ సంచాలకులుగా తెలుగు విభాగ ఒప్పంద అధ్యాపకుడు డాక్టర్ కే.సదాశివ, బిసిసెల్, మహాత్మాజ్యోతిరావుపులే సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ఎంపవర్‌మెంట్ సెల్ సంచాలకులుగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు ను నియమించారు, ఆచార్య వి రామచంద్రంను డీన్ సిడిసిగా, ఆచార్య ఆర్ మల్లికార్జున రెడ్డిని యూజీసీ కోఆర్డినేటర్‌గా, ఆచార్య మహమ్మద్ ముస్తఫా ను అదనపు పరిక్షల నియంత్రణ అధికారి గా, డాక్టర్ బి మేఘనరావు ను ఆంగ్ల విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా, డాక్టర్ జి పద్మజ ను భౌతిక శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలుగా కొనసాగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేసారు.

సమానత్వం, సామాజిక న్యాయమే ఎమ్మార్పీఎస్ ఆశయం

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ

నవతెలంగాణ-దామెర



సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు నిర్మూలించి సామాజిక సమానత్వం సాధించడమే ఆశయంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం గత 29 ఏళ్లుగా పనిచేస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో జిల్లెల్ల మురళీ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోవింద నరేష్‌మాదిగ మాట్లాడుతూ భారత దేశంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నడిపినఉద్యమం తర్వాత అతిపెద్ద సామాజిక ఉద్యమం మందకష్ణ మాదిగ నడుపుతున్న దండోరా ఉద్యమం మాత్రమేనన్నారు .రాజ్యాంగ ఫలాలు జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు లభించి సామాజిక న్యాయం అమలు చేయాలని పాలకుల మీద పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని చూసి మాదిగలు పీడితులు అణగారిన వర్గాల ప్రజలు గర్వపడాలని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణతోపాటు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, మహిళా భద్రత కోసం 26 ఫాస్ట్ కోర్టులు ఏర్పాటు చేయించడంవంటివి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించినవన్నారు. కులం, మతంతో సంబంధం లేకుండా తెలుగు నేల మీద ఉన్న ప్రతి ఇంటిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం సాధించిన ఫలితాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం మాదిగ జాతిచిరకాల వాంఛ అయిన ఎస్సీ వర్గీకరణ అంశంచివరిదశకు చేరుకున్న దని అంతిమ పోరాటానికి సిద్ధం కావడం జరుగుతుందన్నారు. మాదిగలకు ఆత్మ గౌరవాన్ని అస్తిత్వాన్ని గుర్తింపును తీసుకొచ్చిన ఎమ్మార్పీఎస్ జెండాను జూలై 7న ప్రతి గ్రామంలో ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ మహాసభను జూలై 7న సాయంత్రం 6 గంటలకు వరంగల్ నగరంలోని ఓసిటీ గ్రౌండ్లో నిర్వహిస్తున్నామని ఈ సభలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ పాల్గొంటారన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ నాయకులు కడర్ల నవీన్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అంకిల రాజు మాదిగ,ఇసంపల్లి రాజు మాదిగ, చింతం హరీష్ మాదిగ, ఎడ్ల చిరంజీవి మాదిగ, పాల్సన్ మాదిగ, సుధీర్ మాదిగ, బాబుమాదిగ పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు అందజేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కీము కొరకు ఆసక్తి గల విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాలప్రిన్సిపల్ మామిడి పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఒకటవ తరగతి, 5వ తరగతి విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద జిల్లాకు ఒకటవ తరగతి లో 87 సీట్లు, 5వ తరగతి ప్రవేశంలో 88సీట్లు కేటాయించబడినవని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఈనెల15 వరకు దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ఈ పథకానికి అర్హులని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలకు లక్ష యాభై వేలు, పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రెండు లక్షల వరకు మించరాదని తెలిపారు దరఖాస్తు తో పాటు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఒకటవ తరగతిలో చేరదలుచుకున్న విద్యార్థులు జూన్ 1, 2017 నుండి మే 31,2018 మధ్య జన్మించి ఉండాలని, ఐదోతరగతి విద్యార్థులు జూన్ 1, 2013 నుండి మే 31, 2014 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, కులము, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గత సంవత్సరం చదివిన పాఠశాల నుండి మార్కుల జాబితా, అన్ని జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరణ సంతకం ఉండాలని తెలిపారు. దరఖాస్తులను సహాయ సాంఘిక సంక్షేమ అధికారి నుండి స్వీకరించి, పూర్తిచేసిన దరఖాస్తులను ఏఎస్ డబ్ల్యూ ఓ కు ఈ నెల 15 సాయంత్రం 4 గంటల లోపు సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలిపారు.

అందరికి సహాయ దక్పథం ఉండాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

సమాజంలో సాటి మనిషికి సహాయం చేయాల నే దక్పథం ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలని పాపయ్యపేట ఎస్ఎంసి చైర్మన్ జాటోతు యాకూబ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు మౌలిక వసతిలో భాగంగా సీజన్ వ్యాధులు ప్రబలకుండా, ఆరోగ్యంగా ఉండి ఉన్నత చదువులు చదువుకోవాలని ఉద్దేశంతో రెండు సీలింగ్ ఫ్యాన్ నా సొంత ఖర్చులతో బహూకరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, విద్యార్థినీల బందం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా అజాంజాయి మిల్ వరంగల్ డివిజన్ ప్రాంతంలో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తొలగిస్తుండడంతో అబ్బని కుంట, ఈఎస్ఐ, హాస్పిటల్, జాన్ పీర్లు, నర్సంపేటరోడ్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని అందుకు ప్రజలు సహకరించాలని డీఈ శంకేసి మల్లికార్జున్ పేర్కొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి : సీపీఎం

నవతెలంగాణ-నరసింహులపేట

ఉపాధి హామీ కూలీలకు పని వద్ద కనీస సౌకర్యాలు కలిపించుటలో అసమర్థత ఏర్పడిందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ మండిపడ్డారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ గత మూడు నెలలుగా ఉపాధి పనులు చేయించుకొని కూలీలకు బిల్లులు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. మండు టెండలలో పని చేస్తున్న కూలీలకు నీడ, మంచినీరు, ప్రథమ చికిత్స కిట్టుతో పాటు కనీస అవసరాలు కల్పించడంలో తీవ్రంగా విఫలం చెందారని మండిపడ్డారు. ఉపాధి కూలీలకు రోజుకు కనీసం ఎనమిది వందల రూపాయల చొప్పున కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. అగ్రకుల పార్టీల ఎలుబడిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదలు మాత్రమే కూలీలుగా, కార్మికులుగా ఉన్నారని, ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రభుత్వ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట



నర్మెట్ట మండల కేంద్రంలో మల్కాపేట గ్రామంలో హైమాక్స్ లైట్స్‌ను, ఆగాపేట, గండిరామవరం, గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్లకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు, తర్వాత జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సురేష్, ఎంపీపీ గోవర్ధన్ జెడ్పీ మెంబర్ ఎండి గౌస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గద్దల నర్సింగారావు సుధాకర తదితర పాల్గొన్నారు.

'నవతెలంగాణ' కథనానికి స్పందన...

సర్పంచ్‌కి పది వేల రూపాలయల ఫైన్

కొట్టినవి 26... 10 చెట్లకు... పదివేల రూపాయల జరిమానా

అధికార పార్టీ సర్పంచ్‌కి ఓ న్యాయం.. ఇతరులకు మరో న్యాయమా..?

నవతెలంగాణ-నర్సింహులపేట

నవతెలంగాణ కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని కొమ్ములవంచ గ్రామ పరిధిలో ఓ చెరువు కుంట సంబంధించి చెట్లను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చెట్లను నరికి వేశారు. కొమ్ములవంచ గ్రామ సర్పంచి దాసరోజు వెంకటేశ్వర్లు అక్రమంగా చెట్లను నరికి వేసినట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. 'నవతెలంగాణ'లో మంగళవారం కథనానికి ఫారెస్ట్ అధికారులు స్పందించారు. సుమారు 26 చెట్లకు ఫైన్ వేయాల్సి ఉండగా, కేవలం 10 చెట్లకు పది వేల రూపాయల జరిమానా విధించి, మామ అనిపించి జరిమాన వేసి చేతులు దులుపుకున్నారు. దీనిపై ఫారెస్ట్ అధికారులపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరిమానా విధించడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇరిగేషన్ అధికారులు కూడా సమాచారం సేకరించి తగు చర్యల తీసుకుంటున్నట్లు సమాచారం. పది చెట్లతో దులుపుకుంటారో..? లేక ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..?

పేదల గుడిసెలు తొలగించడం అమానుషం

కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్

నవతెలంగాణ-నరసింహులపేట

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురవి రోడ్డు శివారులో సర్వేనెంబర్ 251/1 లో భూమి లేని నిరుపేదలు గత కొంతకాలంగా గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే పేదలకు భూములు పంచాల్సిన ఈ ప్రభుత్వం ద్వంద వైఖరిని అనుసరిస్తూ సోమవారం తెల్లవారుజామున పేదల వేసుకున్న గుడిసెలను కూల్చడం అమానుషం దీనిని కేవీపీఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నర్సింహులపేట మండల కమిటీ పక్షాన తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వ భూములలో పేదలు గుడిసెలు వేసుకోవడం అది ప్రజల హక్కు అధికార పార్టీలో ఉంటూ బడాబాబులు ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు మారుస్తున్న ప్రభుత్వం వారిని పట్టించుకోకుండా గూడు లేని నిరుపేదలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుంటే కూల్చివేయడంఈప్రభుత్వ పరిపాలన నియంత పాలనకు అద్దం పడుతున్నదని, ఈ గుడిసె వాసుల పైన ప్రభుత్వ అధికారులు పోలీసు యంత్రాంగం దాడులు చేసి అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గుడిసె వాసుల పోరాటాలు ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని తక్షణమే ఇళ్ల పట్టాల పంపిణీ చేయాలని కెవిపిఎస్ సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ డిమాండ్ చేశారు.


జేపసీ వర్కర్స్ సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ గ్రామ పంచాయతీ రాష్ట్ర జేపసీ వర్కర్స్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎంపీడీవో, సర్పంచ్‌కు సమ్మె నోటీసు ఇవ్వడం అందజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో 6న రాష్ట్ర వ్యాప్తి నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. గ్రామపంచాయతీలో పనిచేస్తు న్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలి, జీవో నెంబర్ 60 ప్రకారం బేసిక్ వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌కు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, ప్రతి నెల రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కర్‌కు ఇన్సూరెన్స్ ప్రమాద బీమా సౌకర్యాలు 10 లక్షలు ఇవ్వాలని, కార్మికుల పై రాజకీయ నాయకుల వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని, ప్రజా ప్రతినిధులు అధికారుల ఒత్తిడి అరికట్టాలని వారి పై చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆదిశేషులు, వెంకట్ రెడ్డి, ఐలయ్య, అఖిల్, చారి, వెంకన్న, రేణుక, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోడు సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని మిర్యాల పంట గ్రామ ఆదివాసి రైతులు పోడు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలివ్వాలని కోరుతూ మంగళవారం మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు రామగిరి బిక్షం, పాయం సమ్మయ్యలు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ భూములు తప్ప వేరే ఆధారం లేని ఆదివాసీలు పట్టా హక్కులు కల్పించక పోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. 50 కుటుంబాల ఆదివాసీలు సుమారు 100 ఎకరాలు సాగులో ఉన్న భూములు ప్రభుత్వ పరంగా సర్వేలు నిర్వహించారని, అయినప్పటికీ ఫారెస్ట్ అధికారులు ఉద్దేశపూర్వకంగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టా హక్కులు రాకుండా అడ్డుకుంటున్నారని వారు విమర్శించారు. మరొక ప్రక్క బిఆర్ఎస్ ప్రభుత్వం సాగుచేసుకుంటున్న ప్రతి పోడు భూములకు పట్టా హక్కులు కల్పిస్తామని ప్రచారానికి పరిమితమవుతున్నాయి తప్ప అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఆ భూములు తప్ప వేరే ఆధారం లేని ఆదివాసీలు ఏం చేయాలో ఆందోళన చెందుతున్నారని, తక్షణమే పోడు సాగు చేసుకుంటున్న భూములకు పట్టా హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోడు సాగు రైతులు పాయం సమ్మయ్య, సుతార్ బాబు, గుగులోతు హరి, పాయం సూరయ్య , గలిగి కష్ణ, కోడెం భద్రమ్మ, ఖాయం మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల పోరాట ఫలితమే పోడు పట్టాల పంపిణీ

నవతెలంగాణ-గార్ల

పోడు సాగుదారులకు హక్కు పట్టాలు ఇవ్వాలని ఎన్నో ఏండ్లుగా వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితంగానే పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జరిగిన అఖిలపక్ష పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని బాలాజీతండా, నగరం, కోట్యానాయక్ తండ ప్రాంతాలకు చెందిన సాగుదారులకు ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియా చేతుల మీదుగా హక్కు పట్టాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. పేద గిరిజన పోడు సాగుదారులకు హక్కు పట్టాలు ఇవ్వాలని గతంలో అనేక సార్లు వామపక్ష పార్టీలు అనేక పోరాటాలు చేయడం, వినతి పత్రాలు ఇవ్వడం, పోడు భూములలో ట్రెంచ్ పనులను సైతం ఆపడం జరిగిందన్నారు. పోడు సాగుదారులైన రైతులకు సైతం హక్కు పత్రాలు ఇవ్వాలని, ప్రభుత్వం రాయితీలు, రుణాలు, రైతు సంక్షేమ పథకాలను పోడు హక్కు పత్రాలు పొందిన రైతులకు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ, న్యూడెమోక్రసి, కాంగ్రెస్, బిఎస్‌పి పార్టీల నాయకులు భూక్యా హరి నాయక్, యం.గిరిప్రసాద్,ఐ.గోవింద్,జె.వెంకన్న, లోకేష్, జి.సక్రు, జి.భద్రయ్య, ధనియాకుల రామారావు, టి.కృష్ణ గౌడ్, అజ్మీర వెంకన్న తదితరులున్నారు.

కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రైతు సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అక్షర జ్ఞానం, ఆర్థిక స్థోమత లేని నిరుపేద రైతు కుటుంబానికి చెందిన దొడ్డి కొమర య్య తెలంగాణ రైతు సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దుర్మార్గాలను ఎదిరించి, దేశముఖ్‌ల ప్రా ముఖ్య త పెరిగిపోయిన రోజుల్లో వారిని తరిమేసి పోరాటాన్ని చేసి అమరుడయ్యాడని కొనియాడారు. ప్రజలందరూ చైతన్య వంతులుగా ఉండి సంఘటితంగా సమస్యలను పరిష్కరించుకొని, దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి నరసింహస్వామి, పశుసంవర్ధక శాఖ అధి కారి సుధాకర్, బీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, సభ్యులు, తెలంగాణ యాదవ మహాసభ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు నేతుల వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల దిలీప్, జిల్లా సహాయ కార్యదర్శి నసర్ల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



వీరతెలంగాణ అగ్గిరవ్వ దొడ్డి కొమురయ్య

సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగాం



ఆనాటి తెలంగాణలో జాగీర్దారులు, జమీందారుల పెత్తనంతో నలిగి చావడం కంటే ప్రాణాలు బలిదానం చేసైనా తమ జీవితాలను మార్చుకోవాలన్న ధృఢ నిశ్చయంతో కదం తొక్కుతూ ముందుకు సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరతెలంగాణ అగ్గిరవ్వ దొడ్డి కొమురయ్య మొదటి అమరుడుఅని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు.మంగళవారం జనగామ పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలోజనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జనగామ పట్టణం నుండి కడవెండికి సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, ప్రొఫెసర్ ప్రభంజన్‌లు బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆనాడు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలిచ్చిన 4వేల మంది త్యాగధనులు, వారందించిన కర్తవ్యాన్ని ముందుకు తీసుకుపోయే క్రమంలో ఈనాటివరకు తమ రక్తం ధారబోస్తున్న వీరులు ఎందరో ఆ మల్లెలకు పరిమళాలు నింపుతూనే ఉన్నారన్నారు. భీమిరెడ్డి నర్సింహారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణ రెడ్డి, మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ ఆరుట్ల కమలాదేవి వంటి ఎందరో యోధానుయోధుల వీరగాధలే ఈనాటి పోరాటాలకు స్ఫూర్తినిస్తు న్నాయి.కానీ వారు కోరుకున్న గ్రామ స్వరాజ్యాన్ని కూలదోస్తున్న శక్తులు నేడు పెరుగుతున్నాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక, రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదలతో మధ్యతరగతి బాధలు వర్ణనాతీతం అని తెలిపారు. నేడు రాష్ట్రంలో మాజీ జాగీర్దార్లు, జమీందార్లు కొత్త అవతారం ఎత్తి మంత్రులు, ఎమ్మెల్యేలుగా మారారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలకు, అమలు చేసినదానికి పొంతన లేదు. ఇండ్లు లేక పేదలు, స్త్రీలు, పిల్లలు, వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారు. వారికి ఇవ్వడానికి జానెడు భూమి లేదు గానీ పాలక పార్టీల్లో ఉన్నవారికి వందలవేల ఎక రాలు ఎట్లా వస్తోందన్నారు. మౌలిక మార్పులకు అవసరమైన ఎజెండాలతో త్యాగ పూరితమైన ఉద్యమాలు ఉధృతం చేద్దామని తెలిపారు. దొడ్డి కొమురయ్య స్పూర్తితో రానున్న రోజుల్లో ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్యా జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోత్కనూరి ఉపేందర్, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఎం.బీరయ్య, ఎ.సురేష్, ఎం.భవాని, కె.లింగం, వెంకటేష్, పి.కనకాచారి, రజిత, కల్యాణి, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోగల తెలంగాణ తల్లి విగ్రహ ప్రాంగణంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో, మహాలక్ష్మి టెంట్ హౌస్ యజమాని రేపాల అశోక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో ఆ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, కార్యదర్శి మంద ఎల్లయ్యల ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు డాక్టర్ మేడారపు సుధాకర్ తన రక్తంతో మంత్రి ఎర్రబెల్లి పుట్టినరోజు సందర్భంగా చిత్రపటాన్ని వేశారు. ఈ సందర్భంగా ఉష దయాకర్ రావు మాట్లాడుతూ జనహృదయనేతగా మంత్రి ఎర్రబెల్లి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, నాయకులు దొంతమల్ల గణేష్, వీరమల్ల రాజు, పాము శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దవంగర : మంత్రి దయాకర్ రావు జన్మదిన వేడుకలను పెద్దవంగరలో పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, చిట్యాల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, మొక్కను నాటారు. మండల కేంద్రంలో జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ శర్మ, కేక్



కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ పాలకుర్తి సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మండల కేంద్రంలోని రైతు వేదికలో కుట్టు శిక్షణ మహిళలకు తీర్థప్రసాదాలను అందించారు. గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలలో తొర్రూర్ ఆర్డీవో రమేష్, ఎస్సై రాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ మంత్రి సహకారంతో పాలకుర్తి నియో జకవర్గంలోని ప్రతి గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరిరావు, కేతిరెడ్డి సోమనసింహారెడ్డి, ఎంపీటీ సీ ఏదునూరి శ్రీనివాస్, నాయకులు బోనగిరి లింగ మూర్తి, శ్రీరాం రాము, నిమ్మల శ్రీనివాస్, చిలుక బిక్షపతి, వెంకన్న, యాకయ్య, సమ్మయ్య, పవన్, సాయి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని భవానిగడ్డ తండా, కాట్రపల్లి, భవానిగడ్డ తండా, బేరువాడ, పెద్దమోరి తండా గ్రామాల గిరిజన రైతులకు పోడు భూమి పట్టాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ మా గూడాలు మా రాజ్యం అనే నినాదంతో ప్రతి తండాను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వొలం చంద్ర మోహన్, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, భవానిగడ్డ తండా సర్పంచ్ జర్పుల సంధ్య రాజు, బేరువాడ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, పెద్దమోరి తండా సర్పంచ్ హుస్సేన్, సర్పంచ్‌ల జిల్లా ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు, వైస్ ఎంపిపి రావుల నవీన్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ పాల్గొన్నారు.



గూడూరు : మండలంలో మంగళవారం మట్టేవాడ, ముచ్చర్ల, ఏపూర్, చిన్న ఎల్లాపురం, శ్రీ హనుమాన్ తండా, ఉట్ల గ్రామపంచాయతీలలోని అర్హులైన గిరిజనులకు హక్కు పత్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో మొత్తం 4827 కుటుంబాలకు 10430 ఎకరాల భూములకు హక్కు పత్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ ఎం.డి.ఖాసీం, ఎంపిపి బానోత్ సుజాత మోతిలాల్, మండలాధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్కా లక్ష్మణరావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-గార్ల

ఎదురురేదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని కోట్యానాయక్ తండా సమీపంలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, స్థానికుల కథనం ప్రకారం మండలంలోని ముత్తితండా గ్రామానికి చెందిన ధారావత్ పూమ్య(45) సమీపంలో ఉన్న కోట్యానాయక్ తండా గ్రామానికి చెందిన పూమ్య గార్ల నుండి కూలీ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై కోట్యానాయక్ తండా వెళ్తున్న క్రమంలో కొత్త పోచారం గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై గార్లకు వస్తున్న క్రమంలో కోట్యానాయక్ తండా మూల మలుపు వద్ద ఒకదానికి ఒకటి ఢీ కొని ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న పూమ్యకు కంటి సమీపంలో బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు. ప్రమాదం అనంతరం వెంకటేష్ పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. ప్రమాదానికి కారణం అయిన కోత్త పోచారంకు చెందిన వెంకటేష్ ఇంటి ముందు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పూమ్య మతదేహాన్ని ఉంచి మతుడు కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సుమారుగా నాలుగు గంటలకు పైగా ఆందోళన నిర్వహించారు. ఆందోళన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బానోత్ వెంకన్న, బయ్యారం ఎస్సై రమాదేవి,పోలీసు సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ ఆందోళనకు సిపిఎం, గిరిజన సంఘాలు సంఘీబావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్ పటిష్టంగా అమలు చేయాలి

అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-మహబూబాబాద్

పటిష్టమైన చర్యలతో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని గ్రామాలలో అమలు చేయాలని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మహబూబాబాద్ డివిజన్ఎంపిడివో, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించి పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రానున్న 15 రోజులలో స్వచ్ఛ భారత్ మిషన్ పనుల పర్యవేక్షణకు కేంద్ర బృందం జిల్లాలో పర్యటించనున్నందున గ్రామ పంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులపై ర్యాంకింగ్ ఇవ్వనున్న సందర్భంగా గ్రామపంచాయతీలలో అన్ని మౌలిక సదుపాయాలతో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కేంద్ర బృందం అభివృద్ధి పనులకు మార్కులు కేటాయించడం జరుగుతుందని కావున అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రతీ పనిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, జడ్పి సీఈఓ రమాదేవి, డిపిఓ నర్మద, వివిధ మండలాల ఎంపిడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ డ్రైవర్‌గా అవార్డు అందుకున్న రామగిరి మురళీ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ డిపో నుండి రామగిరి మురళి మంగళవారం హైదరాబాదులో బస్ భవన్ యందు ఉత్తమ డ్రైవర్‌గా ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ నేను అవార్డుకు ఎంపికై నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఈ అవార్డు వచ్చిన సందర్భంగా తోటి డ్రైవర్లు, కండక్టర్లు సంతోషాన్ని వెళ్ళబుచ్చారు.

నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరేయడం ఖాయం : బలిదే వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరేయడం ఖాయమని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు బెలిదే వెంకన్న అన్నారు. సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో మంగళవారం ఆపార్టీ నాయకుల సమావేశం సీనియర్ నాయకులు బూర్ల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తమదేనన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ఈనెల 8న ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహా అన్నదానం పేరిట డివిజన్ కేంద్రంలో శివాజీ విగ్రహ కూడలిలో పెద్దఎత్తున కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ఎంపిటిసి రజాక్, సోమయ్య, ప్రభాకర్, బూర్ల రాజు, అశోక్, సత్తయ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో మంత్రి జన్మదిన వేడుకలు

దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్రంలోనే రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 67వ జన్మదిన వేడుకలు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి. లక్ష్మీ ప్రసన్న, కమిటీ సభ్యులు వెల్లి దయాకర్, ఏఎంసీ డైరెక్టర్ చల్లారపు శ్యాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, పల్లగుట్ట ఉపసర్పంచ్ బత్తిని శ్రీను, అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీ రంగాచారర్యులు, క్రిష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని ఛాగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు అన్నెపు ఐలయ్య తల్లి అన్నెపు ఐలమ్మ మరణించగా మంగళవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఇనుగాల నర్సింహారెడ్డి, కనకం గణేష్, పొన్న రాజేష్, బూర్ల రవి, ఆకుల నర్సింగం, యాట యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న డీఏ విడుదల చేయాలి

ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్న పెన్షనర్లు

నవతెలంగాణ-తొర్రూరు



పెండింగ్లో ఉన్న రెండు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, పిఆర్‌సి ప్రకటించి తాత్కాలిక భృతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్లు మంగళవారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ తొర్రూర్ యూనిట్ పక్షాన పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆర్డీవో ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఓపిసిని పునరుద్ధరించాలని, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను వెంటనే మంజూరి చేయాలని, పెన్షనర్స్ కమ్యుటేషన్ రికవరీ కాలాన్ని 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు కుదించాలని ఆయన తెలిపారు. 398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నో సిజల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పెన్షనర్స్ కుటుంబాలకు నగదురహిత చికిత్స అందించాలని కోరారు. నెలలో మొదటి తేదీన పెన్షనర్స్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కే.వెంకటాచారి, ఆర్థిక కార్యదర్శి టి.నాగేశ్వర్, బి.నారాయణ, వెంకట్ నారాయణ, భిక్షాజీ ఏ రాములు, పూల్ సింగ్, సోమయ్య సాయిలు పాల్గొన్నారు.


అల్లూరి సీతారామరాజు ఆశయాలు కొనసాగిస్తాం : మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

భారత విప్లవకారుడు స్వతంత్ర ఉద్యమంలో పోరాట పాత్ర పోషించిన అల్లూరి సీతారామరాజు ఆశయాలను కొనసాగించేందుకు అల్లూరి వారసులు ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి పిలుపు నిచ్చారు. అల్లూరి సీతారామరాజు 125 జయంతిని పురస్కరించుకొని మండలంలోని సింగరాజు పల్లిలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, ఇర్రి అహల్య, బూడిద గోపిలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ భారతదేశము నుండి బ్రిటిష్ వలస పాలకులు పోవాలని నా దేశంలో పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత పోవాలని దేశ సంపద ప్రజలకు అందాలని తన జీవితాన్ని బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నేటి పాలకులు స్వతంత్ర ఉద్యమ పోరాటయోధుల త్యాగాలను, ఓట్లు వేసిన ప్రజలను మర్చిపోయి దేశాన్ని దోచుకుంటున్న శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతూ నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై దేశంలో, రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని, రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలకులని ఇంటికి పంపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ప్రకాష్, ఎస్.విజేందర్, చందు నాయక్, నాగరాజ్, సురేష్ నాయక్, లింగం, రజిత, వరలక్ష్మి, ఎం భవాని, ధనమ్మ, శంకరయ్య దేవదానం, వెంకటరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి : బిక్షపతి ముదిరాజ్

నవతెలంగాణ-రఘునాథపల్లి



గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రతి ఒక్కరూ చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని మాజీ సైనికుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం మండెల గూడెం గ్రామంలో గ్రామ ముదిరాజ్ సంఘం మత్స్య కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా బిక్షపతిని సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఆసంఘం మండల అధ్యక్షులు ఉత్తరపు సత్యనారాయణ ముదిరాజు అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడు తోడుంటానని తెలిపారు.ముదిరాజులు అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో అవకాశం ఉన్నచోట మన కులం నుండి ఒకరు పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు అన్ని పార్టీలు సుపరిచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి అంచలంచెలుగా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని దేశం కోసం సైనికులుగా పనిచేస్తూ ఇటీవల పదవి విరమణ పొందారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు చదువుల పట్ల మక్కువ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉత్తరపు ఉమా రాణి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, ముప్పిడి సాంబ, ముదిరాజ్ సంఘం కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలకు మంచినీటి శుద్ధి యంత్రం వితరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం హెచ్ఎంకు రమేష్‌బాబుకు ప్రవాస తెలంగాణవాసులు పేద విద్యార్థులకు మంచి నీటి శుద్ధి యంత్రాన్ని (మినరల్‌వాటర్‌ప్లాంట్)ను అందజేశారు. చింత నెక్కొండ గ్రామంపై ఉన్న మమకారంతో అమెరికాలో స్థిరపడిన రేణుక బొక్క మెడవరం, పల్లె పాటి స్వామిరావురాధమ్మ, మేడవరం సరోజినీ దేవి జ్ఞాపకార్థం మంచినీటి శుద్ధి యంత్రాన్ని విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి వారి బంధువులు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మణ్ రావు, ఉషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గటిక సుష్మ మహేష్, మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్, యంవి.రావు, రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, టెక్నీషియన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

బుధవారం 5 జూలై 2023

5

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మట్టెవాడ

వ్యక్తిగత కారణాలతో జీవితంపై విరక్తి చెంది పరిగెడుతున్న రైలుకు ఎదురు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి వరంగల్ చింతలపల్లి రైల్వే స్టేషన్ లో మధ్య జరిగింది. వరంగల్ రైల్వే స్టేషన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తలబోయిన శివ (26) యాదవ కులానికి చెందిన వ్యక్తి. హైదరాబాద్ నగరంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. తనకు గల వ్యక్తిగత కారణాలు, ఆర్థికపరమైన సమస్యల వల్ల జీవితంపై విరక్తి చెంది డౌన్ లైన్ -వరంగల్-చింతలపల్లి రైల్వే స్టేషన్ల మధ్య వంచనగిరి రైల్వే గేట్ సమీపాన డౌన్‌లైన్ వెళ్ళు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలు అత్యంత వేగంగా వెళ్లడంతో శరీరం మొత్తంముక్కలు ముక్కలై డౌన్ లైన్ ట్రాక్ లో పడి అక్కడికక్కడే చనిపోయినాడు. దేహాన్ని గుర్తుపట్టలేని విధంగా చిత్రమై పోగా మృతుని వద్ద లభించిన ఆధార్ కార్డ్, ఏటీఎం కార్డ్ ఆధారంగా ఆత్మహత్యకుపాల్పడ్డ వ్యక్తి చెన్నారావుపేట మండలంలోని లింగాపురానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

జన హృదయనేత ఎర్రబెల్లి : మార్నేని



నవతెలంగాణ-ఐనవోలు

ప్రజల కోసం జన్మించిన ప్రజా సేవకుడు, ఓరుగల్లు ముద్దుబిడ్డ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా ఐనవోలు మండలంలో కేక్‌కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటిన ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, రైతుబంధు కన్వీనర్ మునగాల సమ్మయ్య, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చంద్ర రావు, నియోజకవర్గ ప్రచార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్నే రవీందర్ పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఓటమి ఎరుగని నేతగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పుట్టినరోజు సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు పూల మొక్కలు నాటినట్లు తెలిపారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర పంచాయతి రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల పార్టీ వారి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ఏ ఎం సి డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, రైతుబంధు మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్లురావు, కొంకపాక ఎంపిటిసి మోహనరావు, రైతుబంధు జిల్లా సభ్యులు బొబ్బాల జనార్ధన్ రెడ్డి, దౌలత్ నగర్ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు బండి సాయిలు,చీమల బిక్షపతి, పూజారి రామలింగం,బొట్ల భాస్కర్, రాపాక రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

మట్టెవాడ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 67వ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో మంత్రి దయాకర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అనంతరం 100 మంది పేదలకు మంచినీటి స్టీల్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ రావు 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలకు సేవ చేస్తూ మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు మసూద్, గంగాసాని కష్టారెడ్డి, ఎంపి తాహిర్, పోలేపాక ప్రసాద్, మట్టెవాడ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ప్రజల సమస్యలు తీర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలమయ్యాడని మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. మంగళవారం పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న యాత్ర మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తానని మేనిఫెస్టోలో ప్రకటించి ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదన్నారు. కేవలం 35వేల వరకు మాత్రమే రైతులకు రుణమాఫీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో, రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. అదేవిధంగా వద్దులకు వికలాంగులకు రాహుల్ గాంధీ చెప్పిన విధంగా నెలకు 4000 రూపాయల పింఛన్ అందిస్తామన్నారు. నిరుపేద కుటుంబాలకు 500 కే సిలిండర్ గ్యాస్ ఇస్తామన్నారు. కచ్చితంగా రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు.

ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుక్కిన్నే సంతాజి ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, కాంగ్రెస్ నాయకులు కడారి సుధాకర్, మండ సుమన్, హింగే శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

ప్రధాని సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూర్

వివిధ అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి ఈనెల 8న హన్మకొండకు వస్తున్నటువంటి తరుణంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీబహిరంగ సభకు పరకాల నియోజకవర్గంలోని ప్రతి మండలం గ్రామాల నుండి బిజెపి కార్యకర్తలు, యువత భారిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పరకాల నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ముల్క ప్రసాద్ కోరారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజెపి నాయకుల సమావేశంలో ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్ కుమార్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్టు వేణు,ఓబిసి జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఓబిసి మండల అధ్యక్షులు వెల్దె సదానందం, మండల కార్యదర్శులు బయ్య పైడి,రవ్వ శివ ప్రసాద్, తిప్పని రాంబాబు, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ ఊగ సాయి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఈనెల 8న హనుమకొండలో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ విజయ సంకల్ప సభను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పిలుపునిచ్చారు. విజయ సం కల్ప సభ ప్రచార రథాలను మంగళవారం కాశిబుగ్గ ఓసిటి లో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌తో కలిసి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల మోడీ పాలనలో దేశం అన్ని రంగాలలో అభివద్ధి సాధించిందన్నారు.

శాయంపేట : హనుమకొండ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 8న నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని, బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు భట్టు రవి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్, నాయకులు రాయరాకుల మొగిలి, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, కొత్తపల్లి శ్రీకాంత్, నరహరిశెట్టి రామకృష్ణ, కుక్కల మహేష్, సురేష్, దేవరాజ్, సంజీవరావు, చంద్రమౌళి, రాజశేఖర్, నవీన్, విజయ్, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన కొండా

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని వీకర్స్‌సెక్షన్ కాలనీకి చెందిన నరసింహ స్వామి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండా మురళి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. దైవదర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని కొండ మురళి అన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రా ములవారి వీధికి చెందిన గనిశెట్టి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కొండ మురళి పరామర్శించి ఆర్థికసాయం అందించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్గొండ రమేష్, మడిపల్లి కష్ణ, మీసాల ప్రకాష్, కూరతోట సదానందం, మంతెన సునీత, నారగోని స్వప్న, దాసరి రాజేష్, బొట్ల ప్రసాద్, సంపత్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని పాఠశాలను మూసివేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మండలం పరిధిలో అనుమతులు లేని పాఠశాలలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అలాగే ప్రైవేటు స్కూళ్లలో ఏర్పాటు చేసిన పుస్తకాల స్టాళ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎఫ్‌డిఎస్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థిసంఘాల నాయకుల ఆధ్వర్యంలో వరంగల్ మండలం విద్యాశాఖ అధికారి విజయ్‌కుమార్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదెళ్ల శరత్, ఏబీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ.వరంగల్ మండలం పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవడం లేదని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు విద్యార్థుల జీవితాలకు మంచిది కాదని అన్నారు. దేశాయిపేట ప్రాంతంలో ఉన్నటువంటి మంకీ ఫంకీ స్కూలుకి ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నిర్వహించడం జరుగుతుందనీ అదేవిధంగా కాశిబుగ్గ సెంటర్ లో ఉన్న సాయివిజ్ఞాన భారతి హైస్కూల్‌కి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా అక్రమంగా అడ్మిషన్ తీసుకొని స్కూల్ నడిపిస్తున్నారనీ అన్నారు. కాశిబుగ్గ ప్రాంతంలో ఉన్నటువంటి రెయిన్‌బో ప్లే స్కూల్ కూడా అనుమతి లేకుండా నిర్వహించడం జరుగుతుందని హైస్కూల్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం సొంతంగా బుక్ స్టాల్ ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రుల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ పుస్తకాలను పిల్లలకు అందిస్తున్నారని వీటి పైన ఎటువంటి చర్యలు లేవనీ ఇంత జరుగుతున్న విద్యాశాఖఅధికారులకు తెలియక పోవడం చోద్యంగా అనిపిస్తుందని అన్నారు. ఫీజులు వేలు,లక్షల్లో వసులు చేస్తున్నారని తక్షణమే మండల విద్యా శాఖ అధికారి స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఆయా పాఠశాలను సీజ్ చేయాలని ప్రవేట్ పాఠశాలలో బుక్ స్టాల్స్ ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు స్పందించనిఎడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలలపై ప్రత్యక్ష దాడులు చేస్తామని హెచ్చరిక జారీ చేశారు.

పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రోడ్లు, డ్రైనేజ్, బస్టాండ్ కలెక్టరేట్ అభివద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాల అమలు పనులను వెంటనే పూర్తి చేయాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ననపనేని నరేందర్ అధికారులను ఆదేశించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాల పురిగతిపై అన్నిశాఖల అధికారులతో హన్మకొండలోని కుడా కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన ఉదయం 11గంటల నుండి 6గంటల పాటు ఆయా శాఖల అధికారులను పనుల పురోగతి గురించి ఎమ్మెల్యే నన్నపునేని ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు పూర్తి కావస్తున్నాయని మరి కొన్నింటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. నూతనంగా నిర్మించనున్న బస్‌స్టేషన్ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తాత్కాలిక బస్టాండ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. నూతనంగా నిర్మించనున్న కలెక్టరేట్ సమీపంలో డ్రైనేజ్ ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఉర్సుగుట్ట నుండి భద్రకాళి బండ్ వరకు వరద కాలువలు త్వరగా పూర్తి చేయాలని, బిసి కార్పొరేషన్ లోన్ కోసం అప్లై చేసుకున్న వారికి వివరాలుక్షుణ్ణంగా పరిశీలించి,దవీకరించాలనీ అధికారులకు సూచించారు. గృహలక్ష్మి పథకం ఆన్‌లైన్ ద్వారా స్వీకరించి దరఖాస్తు చేసుకోవడానికీ ఏమేమీ అవసరం అనేది ప్రజలకు వివరించాలని గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేదలకు అప్లై చేయడానికి ప్రాసెస్ తెలియని వారికి ఎవరైనా ఉంటే కార్పొరేటర్లు ముందు ఉండి అప్లై చేయించాలనీ పెన్షన్స్ 57-65సంవత్సరాల వయసువారు అప్లై చేసుకోవాల్సిన సైట్‌లో 65 ఏళ్లవారు చేసుకోవడం వల్ల నియోజకవర్గంలో 5వేల పెన్షన్స్ ఆగిపోయాయినీ అన్నారు.

కమిషనర్, కలెక్టర్ నేతత్వంలో ఈ నివేదిక తీసుకొని పరిష్కారం చూడాలనీ పెన్షన్స్ లో చిన్నచిన్న కారణాలతో రావాల్సిన పెన్షన్ ఆగిపోయాయి వాటిని వెంటనే సరిదిద్ది అర్హత కలిగిన పెన్షన్ దారులు కొన్ని కారణాల వల్ల ఆగిపోయిన పెన్షన్స్ పూర్తి నివేదిక అందించాలని అప్రూవల్ అయిన పెన్షన్స్ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. రోడ్డు వెడల్పు, జంక్షన్స్ పనులను త్వరగతిన పూర్తి చేయాలని డివిజన్లలో పలు కాలనీల్లో వాటర్ సప్లై వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే అధికారులు పరిశీలించి పరిష్కార మార్గం చూడాలన్నారు. 24 డివిజన్లలో వాటర్ సప్లై,విద్యుత్,శానిటేషన్ సమస్యను త్వరగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్లు,అధికారులు సమన్వయంతో పని చేస్తూ సమస్యల పరిష్కారించాలని , శంకుస్థాపన జరిగిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి, రోడ్ల నిర్మాణం జరుగుతున్న చోట్లలో పైప్‌లైన్ పనులను కొందరు అధికారులు విస్మరిస్తున్నారు విధుల్లో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

డివిజన్లలో విద్యుత్తుకు సంబంధించిన స్తంభాలు,వైర్లు ఇతర అంశాలను అధికారులు వెంటనే ఆయా ప్రాంతాల్లో పరిశీలించి వెంటనే పూర్తి చేయాలనీ నియోజకవర్గంలోని అధికారులకు వచ్చిన ఏ పిర్యాదునైన వెంటనే స్వీకరించి సమస్య పరిష్కారం చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు కార్పొరేటర్లు అందరితో కలిసి సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న పలువురు అధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయనతో పాటు మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజుయాదవ్, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా,డిప్యూటీ మేయర్ రిజ్వానాషమీమ్‌మసూద్,నియోజకవర్గ కార్పొరేటర్లు, ఆర్అండ్‌బి, రెవెన్యూ,విద్యుత్,జిడబ్లుఎంసి,బిసివెల్ఫేర్, డిఎండబ్ల్యూఎంఓ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు వినతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని మండలంలోని 19 గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తూర్పాటి సునీతకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా నాయకులు గూడెల్లి లక్ష్మణ్, మండల అధ్యక్షులు కుడితాడి రవీందర్‌రావు మాట్లాడుతూ గత పదేళ్లుగా, గ్రామపంచా యతీలో వెట్టిచాకిరి చేస్తున్న తమకు, సరైన జీతభత్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోప్రకారం పెంచిన జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు సైతం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం కారోబార్లకు రూ.19500 జీతం, పంపు డ్రైవర్ ఎలక్ట్రిషన్‌లకు రూ.15,600 జీతభత్యాలు చెల్లించాలన్నారు. ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే అతని కుటుంబానికి రూ.10 లక్షలు బీమా అందించాలన్నారు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భద్రత కల్పించాలన్నారు. సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. పిఎఫ్‌గ్రాట్యుతో ఐడెంటి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు సపాయి కార్మికులు ఎలక్ట్రిషన్ పాల్గొన్నారు.

చల్లాకు అభివృద్ధి ప్రధాత అని చెప్పుకునే అర్హత లేదు : టీడీపీ



నవతెలంగాణ-సంగెం

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అభివద్ధి ప్రధాత అని చెప్పుకునే అర్హత లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలుపరచలేదో అభివద్ధి ప్రధాత అని చెప్పుకుని తిరిగే ధర్మారెడ్డి సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ పరకాల నియోజక వర్గ ఇంఛార్జి గన్నోజు శ్రీనివాసాచారి అన్నారు. గీసుకొండ మండలం కొమ్మాల, విశ్వనాధపురం, నందానాయక్ తండా గ్రామలలో మంగళవారం 'గడపగడపకు గన్నోజు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇస్తానన్నటు వంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాలభూమి, రైతుల రుణమాఫీ, రైతులకు ఉచితఎరువులు, ఇంటికొక ఉద్యోగం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితబంధు పథకాలు, ఈగ్రామాలలో ఎంతమందికి ఇచ్చారు? ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గూడ సంపత్‌రెడ్డి, కేదాసి స్వామి, సాంబరెడ్డి, పరశురాములు, ప రకాల మండల పార్టీ అధ్యక్షులు లక్కం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంగబోయిన రవీందర్, వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రేగురి వెంకటరెడ్డి, నడిగూడ మండల పార్టీ అధ్యక్షులు దెయ్యాల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి బంధుల శివ, గీసుకొండ, పరకాల, నడికుడ, దామెర, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృషితో రోడ్లకు మహర్దశ : ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో మండలంలో అన్ని గ్రామాలలో రోడ్లకు మహర్దశ వచ్చిందని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. ఈ సందర్భం గా వారు మంగళారపేటలో రూ.1.65కోట్లతో చేపట్టిన సిసి రోడ్లపనులను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ మంగరిపేట గ్రామానికి నూతన సిసిరోడ్లగాను 1.65 కోట్ల నిధులు మంజూరుకై కృషి చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలోని మంగళవారిపేట గ్రామపంచాయతీ సీసీ రోడ్లకు గాను ఎఫ్‌డీఆర్ నిధుల క్రింద రూ.40 లక్షలు, ఐటీడీఏ క్రింద 15 లక్షల రూపాయలు, ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలు, కొడితిమాడితండా, భద్రు తండా, బోటిమీదతండా గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్లకు మంగళవారి పేట గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్ల లింకులు కలుపుతూ కోటిరూపాయలతో పనులు చేపడుతున్నట్లు వారి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గ్రామ స్వరాజ్యం మన కళ్ళముందే కనిపించుటకు కషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.నర్సంపేట నియోజకవర్గంలో తండాల అభివృద్ధి దినదినంగా ముందు వరుసలో నిలుపుటకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి అమోఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య రమేష్,ఉప సర్పంచ్ దబ్బేట ఉపేందర్,సొసైటీ డైరెక్టర్ భూషబోయిన రాజు,మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పైండ్ల యాదగిరి, నాయకులు బొల్లు దూడయ్య,మేకల శ్రీను,జలగం బాబు,గొంది నరసయ్య, పోషబోయిన సతీష్, మేకల కేశవులు,అధికారులు ఐటీడీఏ డీఈ రాంరెడ్డి, ఏఈ చందర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు హాజరయ్యారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని దేవిలాల్ తండాకు చెందిన భానోత్ మంగ్య అనారోగ్యంతో మతి చెందగా సందర్భంగా సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు పరామర్శించి తమప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, వార్డు సభ్యులు నాగుల బాబు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, నాయకులు జంగా వీరమల్లు, యువనాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలో 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి ఈరోజు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ లోని ఫార్మసి కళాశాల ముందు ధర్నా చేయడం జరిగింది దీనికి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు, డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ అద్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయడం జరిగింది కానీ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు ఈ రోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవటం బాధాకరమని ఆయనే ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులనులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఆర్డీ ప్రసాద్, జేఏసీ కో చైర్మన్ జరుపుల చందూలాల్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి నాగయ్య, టెక్నికల్ ఇన్చార్జి డాక్టర్ ఎం.సంగీత్‌కుమార్, డాక్టర్ గడ్డం కష్ణ,డాక్టర్ నరసింహులు, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ కే మధుకర్ రావు, డాక్టర్ కల్పన, స్వప్న, శశిధర్, డాక్టర్ సుకన్య, డాక్టర్ ఉషాకిరణ్మయి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్ రావు, డాక్టర్ భాగ్య పాల్గొన్నారు.

దిగ్విజయంగా నాలుగు వసంతాలు పూర్తి

నవతెలంగాణ-సంగెం

ఎంపీటీసీలుగా ఎన్నికై నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందగట్ల కళావతి ఆధ్వర్యంలో ఎంపీటీసీలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో మండల జడ్పీటీసీ, సర్పంచుల, ఎంపీటీసీల, జిల్లా మండల అధికారుల సహకారంతో దిగ్విజయంగా నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య,ఎంపీడీఓ వెంకటేశ్వర్రావు,ఇంచార్జి తహసీల్దార్ రాజేశ్వర్ రావు, ఐబీ డిఇ గణేష్,ఎంపీఓ కొమురయ్య, ఏఈ రమేష్, వివిధ శాఖల అధికారులు హమీద్, సత్యరాజ్, రోహిణి, ఏఓ యాకయ్య ఏపీఎం కిషన్,ఏపిఓ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని దేవిలాల్ తండాకు చెందిన బానోతు మంగ్యా నాయక్ అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, టౌన్ అధ్యక్షులు కూసం రాంచందర్, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు జే సురేందర్ రావు, టౌన్ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్, నాయకులు జాటోతు రవీందర్, బాలాజీ, యాకునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వృద్ధురాలికి సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని చిరుకొండ లచ్చమ్మ ఇల్లు అకాల వర్షాలకు కురవడంతో లచ్చమ్మను మంగళవారం స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు పరామర్శించి తన ఇంటికి పట్టా కప్పించి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం కుక్కకాటుకు గురైన చీదురు పుల్లమ్మను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లచ్చమ్మ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావుకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, వార్డ్ సభ్యులు నాగుల బాబు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, నాయకులు జంగా వీరమళ్ళు,అంబటి కుమార్, యువ నాయకులు, చిన్నపెల్లి అజయ్,కళ్యాణ్,హరీష్ సునీల్, నిఖిల్, చీదురు కిష్టయ్య, చీదురు తిరుపతి చీదురు కిష్టయ్య, చీదురు తిరుపతి,రాహుల్ ప్రదీప్, రాహుల్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో ఊరట ...విత్తనాల కోసం రైతుల పరుగులు

నవతెలంగాణ-శాయంపేట



వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఇటీవల కాలంగా సరైన వర్షాపాతం నమోదు కాలేదు. దీంతో రైతులు నాటిన పత్తివిత్తనాలు పూర్తిగా మాడిపోయాయి. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రైతులు ఊరట చెందారు. దీంతో పత్తి విత్తనాల కోసం ఫర్టిలైజర్ షాప్ ల వద్దకు పరుగులు తీశారు. దీంతో ఫర్టిలైజర్ షాప్ ల వద్ద జన సందోహం కనబడింది. మగశిర ఆరుద్ర కార్తె లో వర్షాలు కురిసినట్లయితే భూమి సంపూర్ణంగా చల్లబడి ఉంటుందని దీంతో పత్తి విత్తనాలు మొలకెత్తుతాయని రైతు లు తెలుపుతున్నారు. ఈ ఏడాది సరియైన వర్షాలు కురియకపోవడంతో నెల రోజులపాటు కాలం వెనక్కి వెళ్లిందని రైతులు తెలపడం గమనార్హం. రాబోయే పునర్వసు ఆశ్లేషనక్షత్రాలలో వర్షాలు సమద్ధిగా కురిస్తే చెరువుల నిండిపో తాయని దీంతోనాట్లు ప్రారంభమవుతాయని రైతులు తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీవర్షంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనబడింది.

పిడుగుపాటుతో ఎద్దుమృతి, రైతుకు అస్వస్థత

నవతెలంగాణ-నల్లబెల్లి

పిడుగుపాటుతో దుక్కిటి ఎద్దు మతి చెందగా రైతు దూకేర మల్లయ్య అస్వస్థ చెందిన సంఘటన మండలంలోని నందిగామ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రైతు మల్లయ్య తన వ్యవసాయ పనుల నిమిత్తం పొలం పనులకు ఎడ్ల బండి పై వెళ్లగా భారీ వర్షం రావడంతో తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో గ్రామ సమీపంలో ఎడ్ల బండి వద్ద పిడుగు పడడంతో దుక్కిటి ఎద్దు అక్కడికి అక్కడే మతి చెందగా మల్లయ్య అస్వస్థకు గురికావడం జరిగింది. గమనించిన గ్రామస్తులు వెంటనే మల్లయ్యను ములుగు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించారు. పిడుగుపాటుకు మతి చెందిన ఎద్దు విలువ సుమారుగా 80,000 రూపాయలు ఉంటుందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు.

15న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఈనెల 15న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవోఆమంచ కృష్ణమూర్తి మంగళవారం తెలిపారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో రిపోర్టులను ఈనెల 12న ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

ఆర్‌డిఎఫ్‌లో ఇంటర్ మీడియట్ ఉచిత విద్య

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ వనితా అచ్యుతపాయ్ ఆర్‌డిఎఫ్ కళాశాల ఆధ్వర్యంలో 10వ తరగతి చదివి ఉత్తీర్ణత సాధించిన లేదా ఫెయిల్ అయిన బాలికలకు పదవ తరగతి బేసిక్స్ అందించి ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా హాస్టల్ వసతితో అందిస్తున్నట్లు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆడేపు జనార్ధన్ తెలిపారు. మొదటి సంవత్సరం- బేసిక్ విద్య, రెండవ సంవత్సరం-ఇంటర్ మొదటి సంవత్సరం విద్య, మరియు మూడవ సంవత్సరం-ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మొదటగా సంప్రదించిన పది మందికి మాత్రమే ఉందన్నారు. కాగా గమనించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం సెల్ నెం. 9963316930 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తి

మట్టెవాడ : చరిత్రకు నిలయమైన వరంగల్ నగర నడి మధ్యన గోవిందాద్రికొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి, భూదేవి, నీలాదేవి సతీసమేతుండైన శ్రీగోవిందరాజస్వామి దేవస్థానంలో పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయటం జరిగిందని పాలకవర్గం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన సుంకరి రాజు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఖర్చు కాగా, విషయాన్ని స్థానికుల ద్వారా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎం ఆర్ఎఫ్ నిధి నుండి 25,000 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. మంజూరైన చెక్కును బాధితుడు రాజుకు మంగళవారం నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్‌కి అలాగే సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇరుమల్ల బాలమణి రాజయ్య,ఎంపీటీసీ భూక్య జుమ్లాల్నాయక్ ,పొగాకుల రవి, మర్రి ఓదెలు, ఇరుముల్ల బాపూరాజ్, రాజు, పొగాకుల తిరుపతి, కర్ణాకంటి ఎల్లయ్య, నాం శ్రీనివాస్, ఉదయ్, వేణు, రాజు, అజయ్, నాగరాజు, బాబు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని పగిడిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ శిరీష మంగీలాల్, డీఈ శ్రీరామ కోటి మంగళవారం భూమి పూజచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ప్రత్యేక చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.20 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం చేపట్టబోతున్నమని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరయ్య, వార్డు సభ్యులు గంధసిరి సింధుజ శ్రీపాల్, యూత్ మండల అధ్యక్షులు దుండి మురళి, ఏఈ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ మంగు, మండల నాయకులు గంధసిరి వెంకన్న, భూపతి బాలమల్లు, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ మంగ్య నాయక్, గ్రామ అధ్యక్షులు దుండి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మాచర్ల రమేష్, రవీందర్, ఏఈ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ మంగు, వీరయ్య, వెంకన్న, ఉప్పలయ్య, ఉప్పలయ్య, శ్రీకాంత్, విజేందర్, వీరన్న, యాకన్న, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు






నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనుక దొడ్డి కొమురయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలో రాజీవ్ చౌరస్తాలో సిపిఎం పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కడవెండి గ్రామంలో విసునూరు దొరఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన ఆంధ్ర మహాసభ ర్యాలీలోమొదటి తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం మను షుల మధ్య కుల, మత ఘర్షణలు లేపి దోపిడీదారులకు ప్రజల సంపద అంత కట్ట పెడుతున్నారని, ప్రజలు నుండి బయట పడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్ర యత్నాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మాదార్, సిపిఎం మండల నాయ కులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, నాయకులు పనికర రాజు, బచ్చు శ్రీలత, బీఎస్పీ మండల అధ్యక్షులు చెరుపల్లి కుమార్, ఒగ్గుల లక్ష్మణ్, సిఐటియు నాయకులు ఏనుగతాల వెంకన్న, సమ్మయ్య, పెద్దపురం, తోటరాజు, గా దపాక కుమార్, కత్తుల అశోక్, ఏ.రాజు, బక్క నరసయ్య, బక్క కొల్లాపూరి తది తరులు పాల్గొన్నారు.

కొమురయ్య పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధన : ఎమ్మెల్యే రాజయ్య

లింగాలఘనపురం : దొడ్డి కొమురయ్య పోరాట పటిమ ఎందరికో పోరాట యోధులకు స్ఫూర్తినిచ్చిందని తెలంగాణ ఉద్యమం రెండో దశలోనూ దొడ్డి కొముంయ్య పోరాట స్ఫూర్తి కొనసాగిందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా తెలంగాణ తొలిమాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య 1927 ఏప్రిల్ 3 న జనగామ జిల్లా దేవర్పుల మండలం కడవెండి గ్రామంలో జన్మించారు.1946 జూలై 4 న 19 సంవత్సరాల వయసులోనే దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడయ్యాడని తెలిపారు. విస్నూరి దేశ్ ముఖ్ విసునూర్ రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ దొరసాని ఆగడాలను అరికట్టడంలో భాగంగా ఆరుట్ల రామచంద్రారెడ్డి మిస్సునూరు గ్రామంలో ఆంధ్రమహాసభ పెట్టి అక్కడ విష్ణువురి జానకమ్మ ఆగడాలను అరికట్టడానికి అక్కడ యూవతి యువకులను ఏకం చేసి ఒక సంఘముగా ఏర్పాటు చేశారు. అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతి ఏప్రిల్ 3, వర్ధంతి జులై 4లను రాష్ట్ర ప్రభుత్వం 2023 నుండి అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు గొల్ల కురుమలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వినయాలత, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి, కార్యదర్శి వట్టిపల్లి సంపత్, గౌరవ అధ్యక్షులు చౌదరపల్లి విజయ్ భాస్కర్,గొరిగె మధార్, కేమిడి వీరసా యి మల్లేష్, ఎంపీటీసీ కేమిడి బిక్ష పతి, కర్రె కృష్ణ, జీడికల్ దేవస్థానం చైర్మన్ సానికె మధు, గొరిగె సంపత్, చౌదరపల్లి సతీష్, జనగామ మండల అధ్యక్షుడు బండ రవి,బండ భిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపల్లి శేఖర్, మోటే వీరాస్వామి, కేమిడి యాదగిరి, చిర్ర వీరాస్వామి, శివలింగం, బండ రమేష్, దయ్యాల సత్యనారాయణ, మండలంలోని అన్ని గ్రామాల కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

కాసం కృష్ణమూర్తి నగర్‌లో...

మండలం నెల్లుట్ల పటేల్ గూడెం గ్రామాల శివారులో కాసం కృష్ణమూర్తి నగర్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అధ్యక్షతన దొడ్డి కొమరయ్య వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకరెడ్డి వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భూ దోపిడి పాలన చేస్తూ ప్రజలపై భారాలు వేస్తూ త్యాగాలను వృధా చేస్తూ భోగాలు అనుభవిస్తూ ప్రజలపై భారాలు వేస్తూ దుర్మార్గమైన పాలన చేస్తున్నారని అన్నారు. ఈ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. ముఖ్యంగా తెలంగాణలో ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే ప్రభుత్వం వారికి పట్టాలు ఇవ్వాల్సింది పోయివారి మీద పోలీసులచే దాడులు దౌర్జన్యాలు చేస్తూరియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి భూ దోపిడీ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ఇంటి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఈ.అహల్య, ప్రకాష్ దేవదానం, శంకరయ్య, డి.నాగరాజ్, సిహెచ్ రజిత, వరలక్ష్మి, భవాని, తదితరులు పాల్గొన్నారు

బచ్చన్నపేట : మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బెజాడి సిద్ధులు, అధ్యక్షులు జంగిడి సిద్ధులు, జీఎంపిఎస్ అధ్యక్షులు ఎంటే శ్రీనివాస్, కరికే కర్ణాకర్, ఒగ్గు ఐలయ్య, గుండా సిద్ధులు, తుప్పత్రి బాలయ్య, ఏనుగుల కుమార్ మల్ల రవి, బండారి రాజు,మల్ల కరుణాకర్ పాల్గొన్నారు.

గార్ల : జాగీర్దారులు,జమిందారుల పెత్తనంలో నలిగి చావడం కంటే వెట్టి చాకిరీ విముక్తి కోసం ప్రాణాలు అర్పించైనా తమ జీవితాలను మార్చుకోవాలన్న ధృఢ సంకల్పంతో చేసిన పోరాటంలో తొలి అమరుడుగా నిలిచిన పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, ఎన్డి మండల కార్యదర్శి జి.సక్రు, గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం మండల కార్యదర్శి ఐ.గోవింద్ లు అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక మంగపతిరావు భవనంలో మంగళవారం సిపిఎం అధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి సభలో వారు మాట్లాడారు. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి సాయుధ పోరాట ఫలాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు భూక్య హరినాయక్, యం.గిరిప్రసాద్, బి.లోకేశ్వరావు, కాంగ్రెస్, బిఎస్ పి నాయకులు ధనియాకుల రామారావు, టి.కృష్ణ గౌడ్, ఎ.వెంకన్నసిపిఐ నాయకులు లోకేష్ తదితరులు ఉన్నారు.

ఎఐకేయంఎస్ అధ్వర్యంలో...

సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక న్యూడెమోక్రసి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరయ్య చిత్ర పటానికి ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.మనోహర్, వీరభద్రం, మానియా, గణేష్, జి.మాధవరావు, కాంతారావు, ఉపేందర్ ఉన్నారు.

న్యూడెమోక్రసి అధ్వర్యంలో...

తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో పెత్తందార్లు, భూ స్వాముల ఆగడాలను ఎదురొడ్డి పోరాడి సాయుధ పోరాటంలో విజయం సాధించడం జరిగిందని సర్పంచ్ కుసిని బాబురావు అన్నారు. సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని న్యూడెమోక్రసి పార్టీ అధ్వర్యంలో మండలంలోని మద్దివంచ గ్రామంలో ఘనంగా నిర్వహించి గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, శ్రీ రాములు, యం.మహేష్ కుమార్,రంగారావు, వెంకన్న, మై బెల్లి,అప్పయ్య ఉన్నారు.

దొరలకు వ్యతిరేకంగా పోరాడిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

కొత్తగూడ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు బాగాన నిలిచి దున్నే వానికి భూమి కావాలని దొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న, పిడిఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలంలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని న్యూ డెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవకారులు మేధావుల పై తప్పుడు కేసులు, ఉపా కేసులు అమలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో ఉద్యమకారుల పై పెట్టిన ఉపా కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్,జీవన్, నరేష్, పూర్ణ చందర్, రామచంద్రు, నాగరాజు, మహేందర్, వెంకన్న పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహం ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి
జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

మహబూబాబాద్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితో ముందుకు యువత సాగాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర దొడ్డి కొమురయ్య చిత్రపటానికి గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొల్లం అశోక్ మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన దొడ్డి కొమరయ్య విగ్రహాలు ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, అదే విధంగా పాఠ్యపుస్తకాల్లో దొడ్డి కొమురయ్య పాఠ్యాంశాన్ని చేర్చాలని, జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరును పెట్టాలని వారు కోరారు. ప్రభుత్వం దొడ్డి కొమరయ్యను గుర్తించి వారి జయంతులను వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించే కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు, జిల్లా నాయకులు గంద్రకోటి కుమార్, పరిసబోయిన మహేష్, ఆ మడగాని రఘు ఎడ్ల శ్రీను, వాసం దుర్గారావు లింగయ్య నేతల వెంకన్న, కసిర బోయిన శ్రీనివాస్, నవీన్ యాదవ్, వీరన్న, రాకేష్ యాదవ్, కొండా రాము, మహేష్ వెంకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్న కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నాడని, ప్రశ్నించే వాళ్ల పై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ భూస్వామ్య దొరల పాలన కొనసాగిస్తున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పద్మ, నాయకులు రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, జెర్రిపోతుల బుచ్చయ్య, కూనూరి యుగంధర్, మహేష్, శేషు, ఏనుగుల మురళి, నూతక్కి భూషణరావు, పొన్నం శ్రీను, రాసమల్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య ఆశయ సాధనలో పనిచేయాలి
జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మంచాల హరీష్ యాదవ్

నెల్లికుదురు : తొలి అమరుడు దొడ్డి కొమరయ్య దొడ్డి కొమరయ్య ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పని చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మంచాల హరీష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని గొర్రెల మేకల పెంపకదారుల మండల అధ్యక్షుడు ఆకుల రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షుడు రాజు యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు శ్రీరాములు, డివైఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన ఎంకన్న, అశోకు, వీరయ్య, ఐలయ్య, వెంకన్న, నరసయ్య, కొమురెల్లి, రవి, ఉమేష్, నాగరాజు, ముఖేష్, మురళి, వెంకటేశు, కేకే యాదవ్, రామల్లు, వెంకన్న, పుల్లయ్య, అనీలు, వెంకన్న పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : ఇనుగుర్తి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు జీఎంపిఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య అమరత్వం పొందిన జూలై 4ను అమరవీరుల దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన జయంతి వరకు ఇనుగుర్తి మండల కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు చిన్నాల కట్టయ్య, గౌరవ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, గౌరవ సభ్యులు, యాదవ కుల పెద్దలు, సొసైటీ డైరెక్టర్లు, విలీన గ్రామాల యాదవులు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య త్యాగం మరువలేనిది
యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొల్లం నర్సయ్య

మరిపెడ : దొడ్డి కొమురయ్య త్యాగం ఎనలేనిదని మరిపెడ మండలం యాదవ సంఘం అధ్యక్షుడు బొల్లం నర్సయ్య అన్నారు. మంగళవారం కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని వీరారంలో దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతల లింగయ్య, యాదవ సంఘం నాయకులు సారగొల్ల లింగయ్య, దాసరి పిచ్చయ్య, చింతల ఎల్లయ్య, కోడి సైదులు, బుర్ర హుస్సేన్, గోగుల సైదులు, చింతల పుల్లయ్య, దాసరి పాల్గొన్నారు.

రైతులను కూలీలుగా మార్చేందుకే ప్రభుత్వాల కుట్ర
సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి

దేవరుప్పుల : దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి అన్నారు. దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని కడవెండిలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య స్తూపానికి, విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, ఇర్రి అహల్య, బూడిద గోపీలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయంత్రం పోరాటంలో పేదలకు భూములు పంచాలని, సామాజిక అణచివేత పోవాలని మహోత్తరమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందన్నారు. సాయుధ పోరాటంలో 4,000 మంది ఆనాడు సాధించుకున్న భూములను, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులు, అభివృద్ధి పేరుతో రైతుల భూములు గుంజుకొని రైతులను కూలీలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై బారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చి పెడుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కొమురయ్య పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జయప్రకాష్, ఎస్ విజేందర్, చందు నాయక్,వెంకట్ రెడ్డిసురేష్, నాగరాజు, లింగం, రజిత, వరలక్ష్మి, భవాని, ధనమ్మ జి శంకరయ్య, టి దేవదానం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూమికోసం భుక్తి కోసం వీరోచితంగా పోరాడిన దొడ్డి కొమురయ్య
టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

తొర్రూరు : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణం అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర అని తలుచుకోగానే మొదటగా స్ఫురణకు వచ్చే వ్యక్తి దొడ్డి కొమరయ్య ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కడివెండి గ్రామంలో ఒక సాధారణ కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబములో జన్మించిన కొమరయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈ.సైదులు, సంజీవరెడ్డి, హేమాద్రి, ప్రభాకర్ ,వీరన్న ,స్వామి ,శ్రీనివాస్, రవీంద్ర కుమార్ ,రాణి, జ్యోతి ,సునిత, సోమేశ్వర్, పవన్, వీరస్వామి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కషి చేద్దాం :
సీపీఎం మండల కార్యదర్శి మహమ్మద్ యాకోబు

తొర్రూరు : దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్యలు అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండీ యాకూబ్ మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం మొదలైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విస్నూరు దొరల తుపాకి తూటాలకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమరయ్య ఆశయాలను పునికి పుచ్చుకొని మతతత్వ పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని, నియంతత్వ పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై మరో తెలంగాణ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తిమ్మిడి రవి, గిరిజన సంఘం నాయకులు ధరావత్ యాకన్న, తదితరులు పాల్గొన్నారు.












దయన్నతోనే నియోజకవర్గ అభివృద్ధి

జిల్లా రైతు సమితి సభ్యులు గ్రామ సహాయం కష్ణ కిషోర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతోనే పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని రైతు సమితి జిల్లా సభ్యుడు రామసహాయం కిషోర్ రెడ్డి, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలు అన్నారు. మంత్రి దయాకర్ రావు జన్మదిన సందర్భంగా తొర్రూర్ మున్సిపల్ 3, 4,8వ వార్డు కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపన్ననర్యాటి గజానంద్ ల ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 70 ఏళ్ల నుండి జరగని అభివద్ధి మంత్రి దయాకర్ రావు చేశారని అన్నారు. కోట్లాది రూపాయలు మంజూరు చేసి తొర్రూర్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేసిన ఘనత మంత్రి దయన్నకే దక్కిందన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్,కౌన్సిలర్లు గుగులోతు శంకర్, కర్నె నాగజ్యోతి నాగరాజు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి జలీల్, మడిపల్లి,బొజ్య తండా సర్పంచ్‌లు వేల్పుల అంజలి ఐలయ్య, కాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వారికి అధికారుల అండదండలు

ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు చందూలాల్

నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీలో రియల్ ఎస్టేట్ నిర్వహించేవారికి అధికారుల అండదండలు ఉన్నాయని లంబాడాకుల పోరాట సమితి మండల అధ్యక్షులు బానోత్ చందులాల్ ప్రకటనలో పేర్కొన్నారు అధికారుల అండదండలతో ప్రభుత్వ చేరువు శిఖములు ప్రైవేటు వ్యక్తుల భూముల కొనుగోలు చేసి జెసిబిలు పెట్టి చెరువులను మట్టిని తీసి ఇటుక బట్టీలు తరలిస్తున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీ పాలకవర్గ అధికారులు, రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వివరిస్తుండడంతో అసలు ప్రభుత్వం ఉందా..? లేదా..? అన్నారు. మండల కేంద్రంలో మూడు అంతస్తుల భవనాలకు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఫిర్యాదులు చేసిన కనీసం పట్టించుకునే నాధులు లేరని పేర్కొన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకొని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల లంబాడాకుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

సీఎం కేసీఆర్ రుణం తీర్చుకుంటాం : సర్పంచ్

నవతెలంగాణ-కొత్తగూడ

ఎన్నో సంవత్సరాలుగా పోడు భూముల పై ఆధారపడి జీవిస్తున్న రైతులకు పోడు పట్టాలు అందజేసిన సీఎం కెసిఆర్ రుణం తీర్చుకుంటామని రామన్నగూడెం సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్ అన్నారు. మంగళవారం మండలంలోని రామన్న గూడెం తండ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 260 మందికి పోడు పట్టాల బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన యువకుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-గార్ల

ఆదివారం ఖమ్మం-సూర్యాపేట రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన యువకుడు నూనావత్ వేణు కుటుంబాన్ని మంగళవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అంగోత్ బిందు పరామర్శించారు. ప్రమాదంలో తీవ్రమైన గాయాలతో బయటపడిన వేణు తండ్రి నూనావత్ కేవుల్యాను, కుమారుడుని కోల్పోయి దుఃఖంతో ఉన్న వేణు తల్లి భద్రమ్మను చైర్ పర్సన్ బిందు పరామర్శించి మనోధైర్యం అందించారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకోని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ నూనావత్ జ్యోతి, బిఆర్ ఎస్ నాయకులు ఎస్.నరసింహ, ఎస్.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మంత్రి దయాకర్ రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని లక్ష్మక్కపెల్లిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కుట్టు శిక్షణతో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మండలంలోని, అమ్మపురం గ్రామ రైతు వేదికలో సెర్ప్, స్త్రీనిధి సంస్థల ఆధ్వర్యంలో మూడో విడత ఉచిత కుట్టు శిక్షణ శిబిరానికి వచ్చిన మహిళలుకు మంగళవారం అమ్మాపురం, గుర్తురు, సోమారం, జమస్తాన్ పురం, ఖానాపురం, జి కే తండ, తదితర గ్రామపంచాయతీలకు చెందిన 50 మంది మహిళలకు ఎంపీపీ, జెడ్పీటీసీలు కుట్టుమిషన్ల శిక్షణ గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్టు శిక్షణ సౌలభ్యంగాను, ఆదాయ మార్గం గాను, కుటుంబ అవసరాలను తీర్చేదిగా ఉంటుందని తెలిపారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి సహకారంతో ఈ ప్రాజెక్టును మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.5.10 కోట్లతో ప్రారంభించారని తెలిపారు. కుట్టు శిక్షణ అందించి విలువైన మిషన్లను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సంగెంలోని టెక్స్ టైల్ పార్కులో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కే అంకూస్, సర్పంచ్ కడెం యాకయ్య,ఎంపీటీసీ భూక్య గణేష్ , సర్పంచ్ సోమ్లా, చెట్టుపల్లి ఉమారాణి ,ఏపీఎం సంగ ఉపేందర్, నాగవాని,కవిత సీసీలు ఉమా రాణి,ఉషారాణి,వెంకటయ్య, శిక్షకురాలు సరస్వతి, వీవోఏలు బోమగాని రాధిక, ఈదులూరి రవిందర్, కె శిరీష, రజిత, సరస్వతి, ఎం శిరీష, సరిత తదితరులు పాల్గొన్నారు.



సీఆర్‌టీ పోస్టులను భర్తీచేయాలి

నవతెలంగాణ-ఏటూర్‌నాగారంఐటీడీఏ

ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీఆర్‌టీ పోస్టులను భర్తీ చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిశె బాలకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ ఏపీఓ వసంతరావుకు వినతి పత్రాన్ని సమర్పించి ఆయన మాట్లాడారు. సీఆర్‌టీ పోస్టులను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుంచి వివరాలను సేకరించి పారదర్శంగా చేపట్టాలన్నారు. ఇప్పటికే ఉట్నూరు ఐటీడీఏలో సీఆర్‌టీల నియామకం జరిగిందన్నారు. సబ్జెక్టుల వారీగా పోస్టులు ఖాళీ ఉండడంతో గిరిజన విద్య కుంటుపడుతుందన్నారు. ఇప్పటివరకు ఉన్న సీఆర్‌టీలు సక్రమంగా విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన విద్యను మానిటరింగ్ చేయడానికి డిప్యూటీ డీఈఓను నియమించాలన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇవ్వాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా ముక్తేశ్వర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన లేల్ల ముక్తేశ్వర్‌ని యూత్ కాంగెస్ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అనంతరం కట్కం అశోక్ మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం, శ్రీధర్‌బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు.

ఆదర్శ వివాహాలతో సమాజంలో మార్పు

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఆదర్శ వివాహాలతో ఎలాంటి తారతమ్యాలు లేకుండా సమాజంలో మార్పు వస్తుందని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం పరశురాంపల్లి గ్రామానికి చెందిన జిట్టబోయిన ప్రశాంత్ (దివ్యాంగ) వికలాంగుడు, నగరంపల్లి గ్రామానికి చెందిన కాటబోయిన రమ (మూగ) ఇటీవలే వివాహం చేసుకున్నారు. వారు మ్యారేజ్ సర్టిఫికేట్ కోసం మంగళవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చారు. వధూవరులకు నూతన వస్త్రాలతోపాటు వివాహ ధృవీకరణ సర్టిఫికేట్ అందించిన తస్లీమా వారిని ఆశీర్వదించారు. మనుషులలో ఎలాంటి లోపాలు ఉన్నా శరీరానికే కాని మనసుకు కాదని, సమాజంలో ఆదర్శ వివాహాలతో తారతమ్యాలు సమసిపోతాయన్నారు. ఆదర్శ వివాహం చేసున్న దంపతులను అభినందించారు.

దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిది

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరువలేనిదని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా వెట్టి చాకిరీ పోవాలని, భూమి కోసం, భుక్తి కోసం అలుపెరుగని పోరాటం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈసమావేశంలో కురుమ సంఘం నాయకులు కోరే సుధాకర్, సకినాల మల్లయ్య, చేపూరి ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దంపేటలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు గ్రామంలో సోదాలు నిర్వహించి ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామ కూడలిలో గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా మావోయిస్టులకు సహకరించినా, ఆశ్రయం కల్పించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గ్రామంలో మత్తు పదార్థాలు గుడుంబా, గంజాయి వంటి నిషేధిత వస్తువులు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

'బీసీ కార్పొరేషన్ రుణాల సర్వే చేయాలి'

నవతెలంగాణ -మహాముత్తారం

బీసీ కార్పొరేషన్ రుణాలను త్వరగా సర్వే చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో నర్సరీని తనఖీ చేశారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ 1 ను తనిఖీ చేసి పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. అనంతరం రాగి లడ్డు గర్భిణులకు, పిల్లలకు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ 21-22 -23 ఆర్థిక సంవ్సరానికి సోషల్ ఆడిట్ రికార్డ్స్ పెండింగ్ ఉండొద్దని సూచించారు. హరితహారం కింద ఇంటింటికీ 5 మొక్కలు మూడు రోజులలో పంపిణి చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఎంపీఓ శ్రీనివాస్‌రావు, ఈసీ, పంచాయతీ కార్యదర్శులు, టిఏ, ఎఫ్ఏ, మేట్లు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు మంజూరు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ములుగు

జంగాలపల్లి నుండి అంకన్నగూడెం వరకు డబుల్ రోడ్ తక్షణమే మంజూరు చేయాలనీ, జంగాలపల్లి నుండి కన్నాయిగూడెం వరకు ఆగిపోయిన రోడ్డును తక్షణమే ప్రారంభించించాలని సీపీఐ(ఎం) ఏజెన్సీ నాయకులూ గుండెబోయిన రవిగౌడ్, గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచారకార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు, చిందు హక్కుల పోరాటసమితి జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం పరుశరాం కోరారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్ గణేష్‌కు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. జంగాలపల్లి నుండి కన్నాయిగూడెం రోడ్డుకు వరకు డబుల్ రోడ్డు కోసం ఉన్న రోడ్డును తవ్వి కంకర పోయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరారు. అంకన్నగూడెం వరకు డబుల్ రోడ్డు పనులు చేపట్టాలని అన్నారు. ఈరోడ్డు నిర్మాణం వాళ్ళ తొమ్మిది గ్రామపంచాయితీల ఇరువైగ్రామాలప్రజలు రోజు వివిధ పనులనిమిత్తం జిల్లా కేంద్రానికి ప్రయాణం చేస్తారని వారిసమస్యలు పరిష్కరించాలన్నారు.

జీఓ 46 రద్దు చేయాలి : యూత్ కాంగ్రెస్

నవతెలంగాణ- ములుగు

జీఓ 46ను రద్దు చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనరతం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ పోలిస్ నియామకాల్లో ములుగు జిల్లా వివక్షకు గురవుతుంది అని పోలిస్ నియామకాల్లో కేవలం 2 శాతం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగులుగా ఉండాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. జీఓ 46ను ఉపసంహరించుకావాలని డిమాండ్ చేశారు.లేదంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,ములుగు మండల అధ్యక్షులు చాంద్ పాషా,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మత్సశాఖ అధ్యక్షులు కంబాల రవి,ఎన్ఎస్యు ఐజిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, యూత్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు తీర్చేదెన్నడు : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మంగపేట

దశాబ్దాల తరబడి కనీస సౌకర్యాలు లేక మండల కేంద్రంలోని పొద్మూరులో జీవిస్తున్న దళిత ప్రజల సమస్యలు తీర్చేదెప్పుడని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గుగ్గిళ్ల సురేష్ నిలదీశారు. మంగళవారం మండలంలో ధర్నా రాస్తారోకో చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దళితులకు మూడెకరాల పట్టా భూములిస్తానని నమ్మబలికి నేటికీ ఎకరం పొలం ఇవ్వలేదని అన్నారు. పోడు భూములకు పట్టాల విషయంలో మండల దళితులకు అన్యాయం చేశారని ఆరోపించారు. మండల కేంద్రంలోని పొద్మూరుకు గొదావరి ముంపు పొంచి ఉందని అన్నారు. ఆయా కుటుంబాలకు ప్రతి ఇంటికి మూడెకరాల పట్టా భూమి, ఇంటి స్థలం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిచ్చి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్, తహసీల్దార్ లకు పలుమార్లు వినతి పత్రాలిచ్చినా న్యాయం జరగలేదని అన్నారు. వచ్చే వర్షాకాలంలో గోదావరి ముప్పు పొంచి ఉందని, పాలకులు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. బేత నర్సింహారావు, దాసరి సమ్మక్క, కాట ఆదిలక్ష్మి, బోడ పుల్లయ్య, దాసరి ఎల్లయ్య, లంజపెల్లి చిన్న లాలయ్య, లంజపల్లి మదనమ్మ, దాసరి రాజేశ్వరి, దాసరి స్వరుప లు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి, వివేకానంద వర్ధంతి

నవతెలంగాణ- ములుగు

బరిగలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్‌సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని, స్వామివివేకానంద వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో యువత, అనేక మంది వివేకానంద స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదిగి స్థిర పడ్డారన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తొలి సాయుధ పోరాటం వీరుడు దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాదవ సంఘం గౌరవ అధ్యక్షుడు లచ్చయ్యయాదవ్ మాట్లాడారు. కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడి కొమురయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. మండల యువజన అధ్యక్షుడు బాబుయాదవ్ తహసీల్దార్ మాధవి పలిమెల తహసిల్దార్ స్రవంతి, డిప్యూటి తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐ అంకుస్, సౌభాగ్యవతి, ఎమ్మార్పీఎస్ నాయకుడు మోతే సాంబయ్య, చెన్నూరి వెంకటయ్య, నాయకులు అశోక్, రమేష్, చిన్నన్న మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు: రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్ కోరారు. మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని మండలంలోని ఇప్పలపల్లిలో ఘనంగా నిర్వహించారు. నేటి పాలకులు యువ త ను తప్పు దారీ పట్టిస్తున్నారన్నారు. కుల, మతాల పేరుతో ప్రజల్లో వైషమ్యాలు సృష్టిస్తున్నారని అన్నారు.దేశంలో సుమారు 24 కోట్లకు పైగా యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసల బాట పడుతున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. నేటి యువత పోరాటాలలోకి రావాలని పిలుపునిచ్చారు. పోచంపల్లి కత్తెరశాల, కటికొల కొమురయ్య, బాలిని కుమార్, పోచంపల్లి రమేష్, అక్కల వెంకటయ్య, బండారి రాజయ్య, కొరపర్తి రాజ పోషక్క, జాగిరి పద్దిన్ , అక్కల గట్టు రాజు, పెరిగొండ సమయ్య, నాయకులు పాల్గొన్నారు.

మండుతున్న కూరగాయల ధరలు..

బెంబేలెత్తుతున్న వినియోగదారులు..



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పెరుగుతున్న కూరగాయాల ధరలు వంటింటి బడ్జెట్‌ను మారుస్తుండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ధరలు పెరుగుతున్నంత వేగంగా సంపాదన లేకపోవడంతో అర్ధాకలితో కొంతమంది ఉంటుంటే మరి కొంతమంది ఒకపూట భోజనంతోనే జీవితాలను భారంగా నెట్టుకొస్తున్నారు. పెరిగిన ధరల కారణంగా సామాన్య మానవునికి మంచి పోషకాలను అందించే పప్పు ధాన్యాల ధరలు సైతం సామాన్య మానవునికి అందు బాటులో లేవు. పెరిగిన కూరగాయల ధరలతో ఏం తినేటట్లు లేదు. ఏం కొనేటట్లు లేదు అనే పరిస్థితి నెల కొంది. మొన్నటి వరకు నిత్యావసర సరుకుల ధరలే అనుకుంటే ఇప్పుడు కాయ గూరల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక్క ఉల్లి, బంగాళదుంప మినహా అన్ని రకాల కూరగాయల ధరలు చుక్కలనంటుతున్నాయి. అన్నిరకాల కాయగూరలు కిలో రూ.50 నుంచి రూ.100కుపైగా ధర ఉంటుండటంతో ఏమి కొనాలో, ఏమి తినాలో అని సామాన్యులు తలలుపట్టుకునే పరిస్థితి నెలకొంది.

టమాట పంట ఇతర జిల్లాలలోనే అత్యధిక విస్తీర్ణంలో సాగ పుతుంది. అక్కడి నుంచి ఇతర ప్రాం తాలకు పెద్దఎత్తున ఎగుమతి అవుతుంది. మార్చి, మే నెలల్లో కురిసిన అకాల వర్షా లతో పెట్టిన టమాట పంట దిగుబడి తగ్గి దిగుమతులు లేకుండా పోయింది. ఎక్కడా టమాట దొరక్కపోవడంతో మార్కెట్‌లో దీనికి డిమాండ్ పెరిగింది. దీంతో మొన్నటి వరకు కిలో రూ.15 వరకు టమోట ధర ఉండేది. ఇప్పుడు అమాంతంగా పెరిగి వంద రూపాయలు దాటి రెండువందలకు చేరవైంది. హోల్ సేల్ మార్కెట్‌లోనే కిలో టమోట ధర రూ.100 దాటి ఉంటోంది. రిటైల్‌కు వచ్చే సరికి కిలో రూ.160 వరకు ఉంటోందని వ్యాపారస్తులు అంటున్నారు. ఇదే బాటలో పచ్చి మిరపకాయలు కూడా కిలో రూ.150 వరకు హోలోల్‌సేల్‌లో ఉం దని రిటైల్‌లో ఇది కూడా 150 రూపాయలకుపైగా కిలో ఉంది. ఇక బెండ, వం కాయ, క్యారెట్ వంటివి కూడా కిలో రూ.60 వరకు ధర ఉందని ఇంత పెద్దఎత్తున ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో ఏమి కోనాలి ఏమి తినాలో అంటూ సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని, పూర్తిగా వ్యాపారాలు పడిపోయాయని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ధరలతో ఏమీ కొని తినగలం



కాయగూరల ధరలు అన్ని కిలో వంద రూపాయలకు దగ్గరగా ఉన్నాయి. కనీసం పచ్చడి చేసుకుని తినాలన్నా టమాట, మిర్చి అవసరం అవుతాయి. అవికూడా వంద రూపాయల చేరవ-య్యాయి. ఇక చికెన్ ధరలు కూడా ఈకాలంలో రూ.300కు చేరవవుతోంది. ఇలాగుంటే సామా న్యులు ఏమి కొని తినగలం. ఈధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-బట్టి కాటమరాజు, వినియోగదారుడు

ధరల నియంత్రణపై దృష్టి సారించాలి



ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగాయి. దీనికితోడు కాయగూరల ధరలు పెరిగితే సామాన్యుడు ఏమి కొని తినగలడు. ప్రభుత్వం ఈధరల నియంత్రణపై దృష్టి సారించాలి. సామాన్య మధ్య తరగతికి భారంగా మారిన కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. నిత్యావసర వస్తువుల ధరలతో పాటు కూరగాయల ధరలు ఆకాశాన్నంటడంతో వినియో గదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వినియోగదారుల జేబులకు చిల్లు పెడుతున్నాయి. ఈవి ధంగా వేటి ధరలు చూసిన భగ్గుమంటున్నాయి. కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ఏం కొనాలో..ఏం తినాలో.. దిక్కు తోచని స్థితిలో సామాన్య మానవుడు సతమవుతున్నాడు.

-బొగ్గుల తిరుపతి

ఆల్ ఇండియా ఆర్బిఐ ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్-2023 పోటీలు

ఎల్డిఎం టీ రాజ్‌కుమార్

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లాలోని పాఠశాల విద్యార్థుల కోసం ఆలిండియా ఆర్బిఐ ఫైనాన్షియల్ లిటరసీ-2023 క్విజ్ పోటీలను ములుగు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించినట్లు ఎల్డీఎం టి రాజ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ చల్వాయి జట్టు డి కారుణ్య, పి వైశాలి ప్రాతినిధ్యం వహించి గెలుపొందారు. రెండవ బహుమతి విజేతలు జెడ్పిహెచ్ఎస్ రామన్నగూడెం నుండి జి నవదీప్, జి రక్షిత ప్రాతినిధ్యం వహించి గెలుపొందారు. మూడవ బహుమతి జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి నుండి జె నైషిక, కె జ్యోతిపై ప్రాతినిధ్యం వహించి గెలుపొం దారు. మొదటి బహుమతి విజేతలు జడ్పి హెచ్ఎస్ చల్వాయి జట్టు ఈనెల 10న రాష్ట్ర స్థాయి క్విజ్‌లో ములుగు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ములుగు డీఈవో కార్యాలయం పూర్తి సహకారంతో పోటీలను విజయవంతంగా నిర్వహించామని రాజ్ కుమార్ తెలిపారు.

8న ప్రధానిమోడీ బహిరంగ సభ : బీజేపీ

నవతెలంగాణ-ములుగు

ఈనెల 8న హనుమకొండలో జరిగే బీజేపీ సంకల్ప సభ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో కృష్ణవేణి మాట్లాడారు. కాజీపేటలో పలు అభివద్ధి కార్యక్రమాలకు పీఎం శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. అరంతరం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, తమిళనాడు నుండి వచ్చిన ప్రబారి, తమిళ రాసాను, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, కార్యదర్శి శ్రీమంతుల రవీంద్రచారి, అధికార ప్రతినిధి రెడ్డి దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, బీజేవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కృష్ణాకర్‌రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, ఓబీసీ మోర్చ అధ్యక్షులు రాయికంటి పరమేశ్వర్, జిల్లా సీనియర్ నాయకుడు బాణాల రాజుకుమర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కవిరాజ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి : తాటి కృష్ణ

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 8న హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ భహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మండల పార్టీ అధ్యక్షుడు లోడే శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ ఓరుగల్లుకు విచ్చే స్తున్న సందర్భంగా మండలంలోని 25 గ్రామపంచాయతీలలోని ప్రతీ బూత్ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ఉపా ధ్యక్షుడు అల్లే జనార్ధన్, జిల్లా సీనియర్ నాయకుడు పాకనాటి వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు రామిడి సురేష్, గూడబోయిన సురేష్, జిల్లా దళితమోర్చా ప్రధా న కార్యదర్శి గద్దల రఘు, జిల్లా దళితమోర్చా ఉపాధ్యక్షుడు జాడి రాంబాబు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దంతెనపల్లి నరేందర్, జిల్లా గిరిజన వనబందు కన్వీనర్ భూక్య రతన్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, రాజు, మండల ఉపాధ్యక్షుడు చీకట్ల యకస్వామి, మండల కార్యదర్శి మటూరి సత్యనారాయణ, మండల కోశాధికారి గాదె శ్రీనివాసచారి, మండల దళి తమోర్చ అధ్యక్షుడు రామటెంకి సమ్మయ్య, మండల బీసీ మోర్చా అధ్యక్షుడు బట్ట సాంబశివరావు, మండల నాయకులు బూర సుధాకర్, వెంగయ్య, మూతి రవిలు పాల్గొన్నారు.



వాహన పత్రాలు లేకుంటే జరిమానా... : ఎస్సై

నవతెలంగాణ-చిట్యాల

వాహనాలకు సరైన పత్రాలు లేకుంటే జరిమానా విధిస్తామని ఎస్సై జంగిలి రమేష్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని జడలు పేట గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధృపత్రాలు నంబర్ ప్లేట్లు లేని 17 వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డు పైకి రావద్దని, వస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా పత్రాలు ఉండాలని అన్నారు. వాహన తనిఖీలలో ఎస్సై-2 షాక్ ఖాన్ కానిస్టేబుల్ లాల్‌సింగ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

నవతెలంగాణ మహదేవపూర్

మహదేవపూర్ మండలం బెంగుళూరు గ్రామానికి చెందిన ఆకుల సదానందం(45) కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. బెగులూర్ ఎంపీటీసీగా గెలుపొంది ఎంపీపీగా సంవత్సరం పాటు సదానందం పని చేశారు. ఆయన పదవి కాలంలో మేడిగడ్డ ప్రాజెక్టు ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆ సమయంలో ఎంపీపీగా సదానందం ఉన్నారు. అతని తండ్రి ఆకుల నారాయణ, మాజీ సర్పంచ్ 2 నెలల క్రితం మృతిచెందారు. ప్రస్తుతం ఇతను చనిపోవడంతో వారి కుటుంబంలోవిషాదం నెలకొంది. అతని మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

డిస్ట్రిక్ట్ హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటటిక్స్ 2021-22 ఆవిష్కరణ

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలో పోడు పట్టాల అనంతరం గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, ములుగు జిల్లా చైర్మన్ నాగజ్యోతి, గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, కలెక్టర్ కష్టాదిత్య, పిఓ అంకిత్‌తో కలిసి డిస్ట్రిక్ట్ హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటటిక్స్ 2021- 22 ములుగు జిల్లా పుస్తకాన్ని ఆవిష్కరించారు. అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుటకు ఉపయోగపడే విధంగా గ్రామాల వారిగా గణాంకాలను పారదర్శకంగా తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, జిల్లా అన్ని శాఖల అధికారులు, అధికారి లక్ష్మీనారాయణ, ఉప గణాంక అధికారి, మండల ప్రలిక ఘనంగా అధికారులు నాగరాజు, శ్రీనివాస్, ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగిలి మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెం మొగిలి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. మొగిలి మృతి పార్టీకి తీర నిలోటని మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. మొగిలి భౌతిక గాయంపై పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు. కాం గ్రెస్ పార్టీ అభివృద్ధికి మొగిలి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. మండల ఇన్‌చార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చల్వాయి గ్రామ ఉపసర్పంచ్ తేళ్ల హరిప్రసాద్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగ మణి, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గందె జగన్నాథం, ప్రధాన కార్యదర్శి టి రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట పెన్షనర్లు ధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్‌టీఓ అధికారిణికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేందుకు మూడు దశల్లో ఉద్యమాలు చేపడుతున్నామన్నారు. మొదటి దశలో ఎస్టీఓల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఆర్‌లను విడుదల చేయాలన్నారు. జూన్30తో ముగియనున్న 2023 వేతన సవ రణ కమిషన్‌ను నియమించాలన్నారు. అనేక సమస్యలున్నాయని, వాటిని పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడు తామన్నారు. ఈ కార్యక్రమంలో క్యాత యాదగిరి, సూరయ్య, బాలు, మూర్తి, విజయారావు, లాలు పాల్గొన్నారు.

వర్షం కోసం...జలాభిషేకం

నవతెలంగాణ-గోవిందరావుపేట

వర్షం కోసం మండలంలోని పస్రా గ్రామపంచాయతీ పరిధి నేతాజీ నగర్ గ్రామ మహిళలు మంగళవారం గ్రామ దేవతలకు జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు కావస్తున్నా ఇప్పటి వరకు చినుకు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి మొక్కలు ఎండిపోతున్నాయి. మరికొన్ని పత్తి గింజలు ఇంకా మొలకెత్త లేదు. వరినార్లు ఇంకా పోసుకునే లేదు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మహిళలు ఐక మత్యంగా అందరూ కలిసి వర్షం కోసం బొడ్రాయి, పోచమ్మ తల్లి, ఆంజనేయస్వామి, బంజారాల కులదైవం అయిన చిత్రభవానికి బిందెలతో నీటిని మోసుకు వచ్చి జలాభిషేకం చేశారు. గ్రామ పెద్ద భూక్య బద్దునాయక్, వార్డు సభ్యులు ధరావత్ అన్నపూర్ణ, కుర్ర శ్రీను, మూడు సుగుణ ముఖ్య పులిసి, పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఫేక్ వీడియో పోస్ట్‌పై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ముఖ్యమంత్రిని కించపరుస్తూ తప్పుడు వీడియో పోస్ట్‌చేసినందుకు మంగళవారం దేపాక కృష్ణపై కేసు నమోదు చేసినట్టు పస్రా ఏఎస్సై నరోత్తంరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చనిపోయినట్టుగా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు బలగం సినిమా పాటతో కంపోజ్ చేసి తప్పుడు వీడియోను వాట్సాప్ గ్రూపుల్లో దేపాక కృష్ణ పోస్ట్ చేశాడు. ఈవిషయమై స్థానికుడు లకావత్ నరసింహనాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై తెలిపారు. ఇకపై ఫేక్ వీడియోలను గ్రూపులలో పోస్ట్ చేయరాదని, చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

జిల్లా కలెక్టర్, విద్యాశాఖాధికారికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహాదేపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్ సోమవారం ఆదేశాలు జారీ చేసినందుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లచ్చయ్యయాదవ్ మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. గత వారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు వినతిపత్రం అందించగా పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ భవెష్ మిశ్రా, డీఈఓ రామ్‌కుమార్‌తో పాటు జిల్లా జర్నలిస్టు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తక్షణమే మండల అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50శాతం రాయితీ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం : డీఈఓ

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



ఈఏడాదికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యా యుల నుంచి కేంద్ర విద్యాశాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని, జిల్లాలోని ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జులై 15లోగా http://nationalawardstoteachers.education.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశముందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం : డీఈఓ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా లోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుండి 2023 విద్యాసంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కొరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని మంగళవారం తెలిపారు. http://nationalawardstoteachers.education.jov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను జూలై 15 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు.

మాదిగ జాతిని విముక్తి చేయడమే ఎమ్మార్పీఎస్ ఆశయం

ఎంఎస్‌పీ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

సామాజిక ఆర్థిక రాజకీయ ప్రగతి సాధించి మాదిగ జాతిని విముక్తి చేయడమే ఎమ్మార్పీఎస్ ఆశయమని, ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఎంఎస్పి వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్ మాదిగ అన్నారు. ఈనెల 7న వరంగల్ నగరంలోని ఓసిటి మైదానంలో జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ మహాసభ కరపత్రాన్ని మంగళవారం కాశిబుగ్గలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులతో కలిసి ఈర్ల కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం కేంద్రపై ఒత్తిడి తెచ్చేందుకు జులై 7న వరంగల్ కేంద్రంగా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ మహాసభకుమాదిగలు, మాదిగ ఉపకులాలు మేధావులు ప్రజాస్వామ్యవాదులు, సబ్బండవర్గాల ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు ని చ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ జన్ను మధుకర్, ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ వరంగల్ మండల కన్వీనర్స్ గంగారపు మల్లన్న, మంద రమేష్, నాయకులు పోలేపాక చిన్ని బొట్ల శాంసన్, భరత్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

హనుమకొండ / ఎన్‌జీవోస్ కాలనీ :ఎస్సీ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జులై 7న చలో వరంగల్ ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మంగళవారం హనుమకొండ నియోజకవర్గ కంచరకుంటలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ నియోజకవర్గఇన్చార్జి ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ జూలై 8న భారత ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ రాకను ఆహ్వానిస్తూ సుదీర్ఘకాలంగా జరుగుతున్న ఉద్యమం ఎస్సీ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని స్పష్టమైన ప్రకటన మోడీ చేయాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా వరంగల్ ఓసిటి మైదానంలో జులై 7న ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలని కంచర కుంట్ల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు హర్షం రాజమౌళి,మారెపాక అనిల్‌మాదిగ, అలుక పెల్లి రాజ్ కుమార్ మాదిగ, రామగిరి నాగరాజు మాదిగ,ఎనుముల రాకేష్ మాదిగ,రాజేష్, రామ్ కుమార్ ,అనిల్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఈ 7న వరంగల్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ మహాసభ విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ పిలుపునిచ్చారు.మండలం లోని కొంకపాక, సోమారం, నారాయణపురం, చింత నెక్కొండ, దౌలత్ నగర్ పలు గ్రామాల్లో మాదిగల చైతన్య సమావేశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి సమావేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ " ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం గత పది ఏండ్లుగా మాదిగ జాతి నమ్మకంతో ఎదురు చూస్తుందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాదిగల ఆకాంక్షలను, మనోభావాలను అర్థం చేసుకోవడంలో విఫలమైందని అన్నారు. ఈ నెల 8న వరంగల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా ప్రధానమంత్రి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత మీద స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఈజూలై 7న 29వ సంవత్సరంలోకి అడుగుపెట్టబోతుంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కష్ణ మాదిగ రానున్న నేపథ్యంలో 29 వ ఆవిర్భావ మహాసభను వరంగల్ నగరంలోని ఓ సిటీ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జనగామ జిల్లా నాయకులు జేరిపోతుల సుధాకర్ మాదిగ, జిల్లా నాయకులు మాసాని గోపాల్ మాదిగ, ఎమ్ ఎస్ పి మండల నాయకులు జిల్లా ధర్మయ్య, గద్దల సంపత్, బొడ్డు రాజ్ కుమార్, బొక్కల ప్రవీణ్, తాటికాయల యాకయ్య, కొమ్మాల సంపత్, తాళ్ళ రమేష్, బొమ్మెర రాజు, జీడిప్రసాద్, తాళ్లయాకూబ్, జీడి గట్టయ్య, దబ్బెట నరసయ్య, కందికట్ల స్కైలాబ్, కందికట్ల భాస్కర్, జేరిపోతుల భాస్కర్ పాల్గొన్నారు.

మత్స్యకారుల ఖాతాల్లో నగదు జమ చేయాలి

మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉచిత చేప పిల్లలకు బదులుగా మత్స్య సొసైటీ బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమచేయాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ వినతిపత్రం అందించారు. జూలై 4న హనుమకొండ జిల్లా మత్స్య శాఖా అధికారికి హనుమకొండ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో 24 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్నిజిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్, జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్, మౌటం పవన్కళ్యాణ్, పిట్టల సతీష్ లతో కలిసి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ 2023లో మత్స్యసొసైటీలకు ఉచిత చేప, రొయ్యపిల్లలపంపిణీ కోసం రూ.110 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచే ప్రక్రియను చేపట్టింది. ప్రతి సంవత్సరం ఉచిత చేప, రొయ్య పిల్లల పథకం పేరుతో టెండర్లకు పిలిచి కొద్ది మంది అవినీతి అధికారులు, పాలక వర్గాలు కలిసి మత్స్య కారులకు నాసిరకం చేప, రొయ్య పిల్లలు సంఖ్యలో, సైజ్లో తక్కువగా ఇస్తూ కోట్లాది రూపాయలు దోపిడి చేస్తున్నారని గొడుగు వెంకట్ ఆరోపించారు.వినతిపత్రంలో డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా మత్స్య శాఖా అధికారి నరేష్ హామీ ఇచ్చారు.

కాజీపేట రైల్వే పరంగా అభివృద్ధి చేయడమే రైల్వే జాక్ లక్ష్యం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ప్రాంతాన్ని రైల్వే పరంగా అభివద్ధి చేయడమే తెలంగాణ రైల్వే జేఏసీ లక్ష్యమని,అన్ని అర్హతలు ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ను ప్రధాని నరేంద్రమోడీ రైల్వే డివిజన్ గా ప్రకటించాలని తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ డిమాండ్ చేశారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే మిక్సిడ్ హైస్కూల్ ఆవరణలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ కాజీపేటలో రెండు రైల్వే వ్యాగెన్ పరిశ్రమల ఏర్పాటు స్థలం కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు.

ఏఎంసీ చైర్మన్‌కు గండ్ర దంపతుల పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

పరకాల ఏఎంసి చైర్మన్ బండి సారంగపాణి తండ్రి బండి సాంబయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. మంగళవారం సాంబయ్య పార్థివ దేహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పర్వతగిరి : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దౌలత్ నగర్ గ్రామ నివాసి శంకపల్లి యాకచారి బైకుపై వెళుతుండగా ప్రమాదవశాత్తు కాలు చేయి విరగడంతో మంగళవారం ఏనుమాముల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, రైతుబంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చీమల బిక్షపతి, మాలోతు రవి తదితరులు పరామర్శించారు.

కరానీ స్పైసెస్ యాజమాన్యానికి సన్మానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కరాని స్పైసెస్ యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపన, నిర్వహణలో కరాని స్పైసెస్ ప్రతిభను కనబరిచి, మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అవార్డు తీసు కున్న సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మొగిలి చంద్రమౌళి, మాడూరి వేద ప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, అల్లే సంపత్, కైలాస హరినాథ్, గౌరిశెట్టి శ్రీనివాస్, గాజుల సుమన్, సత్యనారాయణ, ప్రభాకర్,శ్రేణి కార్యదర్శి బీవీరాహుల్ పాల్గొన్నారు.

ఆర్‌బీఐ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ- నెక్కొండ రూరల్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి ప్రథమ బహుమతి గెలుపొందారు. జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో 10వ తరగతి బట్టు నిఖిల్ వర్మ ,8వ తరగతి విద్యార్థిని సోనాలిక, ప్రథమ బహుమతిని పొందినట్లు హెచ్‌ఎం రంగారావు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభచాటి ప్రథమ గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీవాత్సవ అందించారు.

వర్షాలు కురవాలని భూదేవికి జలా అభిషేకం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

వర్షాలు కురవాలని మండలంలోని పెంచికల పేట గ్రామ మహిళలు, రైతులు, కప్పలకు పెళ్లి చేసి గ్రామంలో ఉన్న భూదేవి శ్రీదేవికి బిందెలతో జలాభిషేకం చేశారు. అదేవిధంగా ఆంజనేయస్వామికి సైతం నీటితో జిల్లా అభిషేకం చేసి, వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామల జమున సురేష్ రెడ్డి, ఎంపీటీసీ చెవుల కొమరయ్య, మహిళలు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యులకు సన్మానం : డాక్టర్ రాజ్‌కుమార్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గురు పౌర్ణమి జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా వైద్యులను సన్మా నించడం మా జన్మ హక్కుగా భావించి అంబేద్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎల్‌పి.రాజ్ కుమార్, ఫార్మసీ విభాగం ప్రొఫెసర్ గాదేసమ్మయ్య, ప్రొఫెసర్ జన పరెడ్డి కష్ణవేణి, ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రముఖ వైద్యులైనటువంటి డాక్టర్ బోర గాల రాజమోహన్ అసోసియేట్ ప్రొఫె సర్ న్యూరో సర్జరీ, డాక్టర్ రాజమోహన్ తెలంగాణ ఉద్యమంలో మెడికల్ జాక్ తరపున పాల్గొన్నారు, అలాగే కాకతీయ మెడికల్ కాలేజ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్‌లో వివిధ పదవులు చేసి కె ఎం సి యూనిట్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పనిచేశారు, ఐఎంఏ ట్రెజరర్‌గా పనిచేసారు,ఉత్తమ వైద్యునిగా జిల్లా స్థాయి అవార్డు అందుకున్నారు,అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు ,పూలే సావిత్రిబాయి రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు.ప్రస్తుతం తెలంగాణ టీచింగ్ డాక్టర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రెటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు కోడం రామ్మోహన్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్ ఎంజిఎం హాస్పిటల్ వరంగల్ వీరు చేసిన ఉత్తమ సేవలను గుర్తించి శాలువా బుద్ధుని అంబెడ్కర్ మొమెంటుతో ఫార్మసీ విభాగం మెడిసినల్ కెమిస్ట్రీ లాబరేటరీ లో సన్మానించడం జరిగింది ప్రొఫెసర్ గాదె సమ్మయ్య మాట్లాడుతూ, ముఖ్యంగా వీరిద్దరూ మారుమూల గ్రామ ప్రాంత లలో మెడికల్ ఆఫీసర్ గా ఎన్నో ఉచిత సేవ శిబిరాలను నిర్వహించడం జరిగింది. ఉచిత సేవలు వారి క్లినికులలో ఎం జి ఎం లో అందించినందుకు గాను, ఘనా సన్మానం విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపక బందం సమక్షం లో సన్మానం జరిగింది, కాకతీయ యూనివర్సిటీ లో ప్రభుత్వ డాక్టర్లు ఇలాంటి సేవలను అందిస్తున్నాడుకు గాను విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు,వీరు పూలె,సావిత్రి బాయి పూలె డా.బి ఆర్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకొని పే బ్యాక్ టూ ధ సొసైటీ గా నిలిచిన ప్రముఖ ప్రభుత్వ వైద్యులు అని కొనియాడారు.

అనుమతి లేని నారాయణ కో బ్రాంచి సీజ్ చేయాలి



నవతెలంగాణ-హన్మకొండ

అనుమతి లేకుండా నడుస్తున్న నారాయణ కో బ్రాంచ్ వెంటనే సీజ్ చేయాలని ఏఐఎస్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. ఏఐఎఫ్‌డిఎస్, ఏబిఎస్‌ఎఫ్, స్వేరోస్ ఇంటర్నేషనల్ యూనియన్ ఆధ్వర్యంలో డీఈవోకు వినతి పత్రం అందజేశారు. ఏఐఎండీఎస్, ఏపీ ఎస్ఎఫ్, స్వేరో ఇంటర్నేషనల్ యూనియన్ సంఘ నాయకులు గడ్డం నాగార్జున బొట్ల నరేష్ శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా నారాయణ వైట్ హౌస్ బ్రాంచ్‌తో విద్యార్థులను మోసం చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు సైతం లెక్కచేయకుండా పర్మిషన్ వచ్చిన తర్వాతనే స్కూల్ రన్ చేయాలని చెప్పి సీజ్ చేస్తే దానికి భిన్నంగా సీజ్ చేసిన స్కూలు మళ్లీ ప్రారంభించిన నారాయణ యాజమాన్యాల పై సంబంధిత జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విద్యార్థులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షాన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన జెడ్పీ చైర్మన్



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో రూ.22.00 లక్షల అంచనా వ్యయంతో జెడ్పీ స్టేట్ మాచింగ్ గ్రాంట్-2022-23 నిధుల నుండి మంజూరీ చేసిన ఆరు సీసీ రోడ్ల నిర్మాణాలకు మంగళవారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, సర్పంచ్ దనసరీ కోటమ్మ, ఎంపిటిసి శైలజ, ఉప సర్పంచ్ వీరబోయిన కవిత-సంపత్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబా, సొసైటీ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి-నరసయ్య, వార్డు సభ్యులు సావిత్రి ఎంపిడివో బి.వి చలపతి రావు, పిఆర్ ఎఇ రాజ శేఖర్, ఎంపిఓ వెంకట రమణ, తమ్మిసెట్టి వెంకటపతి, బొబ్బిలి కిరణ్, షేక్ బాషా, చాపల వెంకన్న, షేక్ పాషా, కమల్, దస్తగిరి, మదార్, నాగుల్ మీరా, బిజ్జ వెంకటేశ్వర్లు, కొల్లా హరినాథ్ బాబు, కొల్లా వెంకటేశ్వర రావు, చల్లగుండ్ల ఉప్పలయ్య, నారాయణ, దరంసోత్ కిషోర్, గుండగానీ రామనాథం, సురేష్, వెంకన్న, జానీ, బానోత్ మంత్రియ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వై ఫై విరాళం

నవతెలంగాణ-గార్ల



మండలంలోని ముల్కనూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇదే పంచాయతీ ఇందిరానగర్‌కు చెందిన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న విద్యార్థులకు వైఫై సేవలకు గాను ఇంటర్నెట్ సౌకర్యం నిమిత్తం 5 వేల రూపాయలను విరాళంగా అందించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8,9,10 తరగతులకు చెందిన విద్యార్థులకు మంగళవారం డిజిటల్ తరగతులను ప్రారంభి మాట్లాడారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. డిజిటల్ క్లాస్‌లను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం.ఆర్. వెంకట్రావు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇన్పుట్ సబ్సిడీ ఇంకెప్పుడు పడేది

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొల్లపల్లి బాపురెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

గత ఏప్రిల్ మాసంలో అకాల వర్షాలు పడగల వానల వల్ల జనగామ జిల్లాలోని రైతాంగం లక్షలాది ఎకరాల్లో వరి పంట నష్టపోయి కోట్లాది రూపాయల పెట్టుబడులు మునిగిపోయి రోడ్లెక్కి నిరసన కార్యక్రమాలు చేసిన సందర్భంగా జిల్లాలోని అధికారులు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి పదివేల పరిహారం ఇంకెప్పుడు పడేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొల్లపల్లి బాపురెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం సంఘం ముఖ్య కార్యకర్తలు సమావేశం బండకింది బాలనారాయణ అధ్యక్షతన జరుగగ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ మే నెల 12వ తేదీలోపు నష్టపరిహారం డబ్బులు రైతులకు ఖాతాలో వేస్తామని ప్రగల్బాలు పలికి జూలై 12 వచ్చిన ఎందుకు వేయట్లేదని దుయ్యబట్టారు. కెసిఆర్ సర్కార్ తక్షణం లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని పంట నష్టపోయిన రైతాంగానికి ఈ నెల 10వ తేదీలోపు ఇన్పుట్ సబ్సిడీ డబ్బులు ఎకరానికి పదివేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయాలని, లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగం మండల కార్యదర్శి ఎడబోయిన రవీందర్ రెడ్డి, కొత్తపల్లి బాల నరసయ్య, బలరాములు, ఆత్కూరి లింగం, బాలయ్య, బంజరి అంజయ్య, రావుల రవీందర్ రెడ్డి, గజ్జి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి సేవలు చేస్తూ టికెట్ ఆశించే హక్కు లేదా..?

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ నియోజకవర్గంలో గిరిజనులమై ఉండి పార్టీకి సేవలు చేస్తూ టికెట్ ఆశించే హక్కు లేదా..? జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి డాక్టర్ మురళి నాయక్ ప్రోత్సహించడం వ్యక్తిగత విషయమని, నిరంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్‌లు అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి బలరాం నాయక్ మూడుసార్లు పోటీ చేసి ఓడిపోయారు. జాతీయస్థాయిలో గిరిజన నాయకులుగా పేరు పొందిన బెల్లయ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. గూడూరు మండలం రాములు తండాకు చెందిన గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్, స్థానికంగా గూడూరు మండల కేంద్రంలో ఉంటు పార్టీ బలోపేతానికి నిరంతరం సేవలందిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నునవత్ రాదా పార్టీకి సేవలు అందిస్తూ పలుమార్లు జెడ్పిటిసిగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులు నలుగురు మహబూబాద్ నియోజకవర్గ గిరిజన నియోజకవర్గం కావున ఎమ్మెల్యే టికెట్ ఆశించడం తప్పా అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కావడానికి భరత్ చంద్ర రెడ్డికి మండలం నుంచి సహకారం అందించామని గుర్తు చేశారు టికెట్ ఆశించిన వారందరినీ విస్మరించి ఇలాంటి పదవి లేని డాక్టర్ మురళి నాయకులు ప్రోత్సహించడం వ్యక్తిగత ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ఇలా చేయడం వల్ల అందరి మనసులో గాయపరిచిన వ్యక్తి గా గత నిర్ణయాలతో పార్టీ నష్టపోయే అవకాశం ఉందన్నారు. కనీసం టికెట్ ఆశిస్తున్న మురళి నాయక్ మండల నాయకత్వం పై అసత్య ప్రచారాలు చేయకూడదని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బీరం శ్రీకాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షులు చంటి స్వామి, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, వార్డు సభ్యులు యాకయ్య, యాదగిరి లు పాల్గొన్నారు

కాశాయ కార్పోరేట్ మనువాద దోపిడీనీ అంతం చేయాలి : సదానందం

నవతెలంగాణ-దేవరుప్పుల



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాషాయ, కార్పొరేట్, మనువాద దోపిడి పాలనను అంతం చేసేందుకు ప్రజలు ఐక్య ఉద్యమాలు చేయాలని సిపిఐ (ఎంఎల్) రెవల్యూషనరీ ఇన్సియేటివ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని కడవెండిలో గల దొడ్డి కొమురయ్య స్థూపానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్యతో పాటు దేవులపల్లి వెంకటేశ్వర రావు (డి.వి.), తరిమెల నాగిరెడ్డి (టి.యన్), రియాజ్,రాజు,విజయ్,గౌతంలతో పాటు, మరో విభిన్న పంథాకు చెందిన చారుమజుందార్ కూడా ఇదే నెలలో అమరులు కావటం జూలై నెల విశిష్టతను సంతరించుకున్నదన్నారు. జూలై మాసాన్ని అమరుల మాసంగా పాటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కాషాయ కార్పొరేట్ మనువాద దోపిడి పాలనను అంతం చేసేందుకు కలిసొచ్చే శక్తులన్నింటితో కలిసి పోవాలని, మనువాద శాస్త్రాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉన్న విప్లవకారులను ఐక్యం చేయడానికై సిపిఐ (ఎంల్) ఆర్ఐ ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంల్) ఆర్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు టి.పూర్ణ చంద్ర రావు, అర్షం అశోక్, గొల్లపల్లి లక్ష్మయ్య, ఎం.డి ఉస్మాన్ పాషా, హసన్, సత్తెన్న, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి బంగారు నేత్ర బహుకరణ

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శ్రీ ఆంజనేయ స్వామికి బంగారు నేత్రం బహూకరించినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న మంగళవారం తెలిపారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రానికి చెందిన తుమ్మనపల్లి ఏకాంత చారి, భాగ్యమ్మ దంపతులు ఆంజనేయస్వామికి మిశ్రమ బంగారం 33 వేల రూపాలయల 5.250 మిల్లి గ్రాములు బంగారు నేత్రం ఆలయ చైర్మన్ వెనకదాసుల రామ చంద్రయ్య శర్మ సమక్షంలో అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ వెంకటయ్యతో పాటు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హత్య చేసిన వారిని తప్పించే ప్రయత్నం

నవతెలంగాణ-బచ్చన్నపేట

నల్ల రామకృష్ణయ్య కిడ్నాప్, దారుణ హత్య తర్వాత జనగామ మాజీ ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య నాకు ఫోన్ చేసి రెండు నిమిషాలు మాట్లాడి మా కుటుంబానికి న్యాయం చేయడంలో సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ రోజు వరకు కూడా మా ఇంటికి వచ్చి కుటుంబాన్ని పరామర్శించ లేదు. పోచన్నపేట గ్రామ సర్పంచ్ భర్త గట్టు మల్లేశం(కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి, పొన్నాల వర్గీయుడు) ఈ హత్యలో ప్రధాన నిందితుడుగా పోలీసులు తేల్చి రిమాండుకు పంపిన నేపథ్యంలో బచన్నపేట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటరెడ్డి పొన్నాలకు ఇచ్చిన తప్పుడు సమాచారంతో పొన్నాల హంతకుడు గట్టు మల్లేశంను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. పొన్నాల లాంటి వ్యక్తి హంతకులను కాపాడే ప్రయత్నం చేయడం అత్యంత విచారకరం. తక్షణం పొన్నాల హంతకులను కాపాడే ప్రయత్నం మానుకొని మా కుటుంబానికి న్యాయం చేయడంలో సహాయం చేయాలని కోరుతున్నారు.

మోడీ సభకు భారీగా తరలిరావాలి : సోమయ్య

నవతెలంగాణ-పెద్దవంగర

ఈ నెల 8న హన్మకొండలోని ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీజేపీ సేవా సుపరిపాలన బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్ అన్నారు. మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ సేవా సుపరిపాలన బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, మండల షోషల్ మీడియా కన్వీనర్ కట్కోజు భాస్కర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సోమయ్య, జలగం ఆనంద్, జాటోత్ శంకర్, సాయిని రవి, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానుకోట మార్పుకు సహకరించండి

పారిశుధ్య నిర్వహణకు తొలి ప్రాధాన్యత - మోడల్ వార్డుల ఎంపిక - మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



పారిశుధ్య నిర్వహణలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఇండోర్ పట్టణాన్ని ఆదర్శంగా తీసుకుని పారిశుధ్య నిర్వహణలో మానుకోటలో మార్పు కోసం మున్సిపల్ పాలక మండలి చేస్తున్న కృషికి పట్టణ ప్రజలు సహకరించాలని చెత్త సేకరంలో సమయపాలన పాటించాలని ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నివారించాలని రాజకీయాలకతీతంగా మోడల్‌వార్డులనుఎంపిక చేసి పారిశుధ్య నిర్వహణలో ముందుకు సాగడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమీషనర్ కట్టం గూరు ప్రసన్నారాణి తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో మానుకోటను ఆదర్శంగా నిలిపేందుకు ఇటీవల మున్సిపల్ పాలక మండలి అధికార యంత్రాగం ఇండోర్ సిటీని స్టడీ టూర్ చేసి వచ్చారు. ఆ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ కమిషనర్ మాట్లాడారు. 33 లక్షల జనాభా 10400 పారిశుధ్య సిబ్బంది 700 పారిశుధ్య వాహనాలు 85 వార్డులు 19 జోన్లు ఉన్న ఇండోర్ సిటీలోని పారిశుధ్య నిర్వహణ పనులను మూడు రోజుల పరిశీలించినట్లు తెలిపారు. ప్రధానంగా అక్కడ రాజకీయాలకతీతంగా కార్పొరేషన్ అధికారులు న్యాయ వ్యవస్థ పోలీస్ శాఖ భాగస్వామ్యంతో ప్రజల సంపూర్ణ సహకారంతో స్వచ్ఛమైన పట్టణ నిర్వహణలో భాగస్వామ్యం అయినట్లు గుర్తించినట్లు తెలిపారు. అక్కడ ఆరు రకాలుగా చెత్తను విభజించి సేకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే అక్కడ చెత్త సేకరించే వాహనాలకు జీపిఎస్‌లు అమర్చారని చెత్త సేకరణలో కూడా సమయపాలన పాటిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా పారిశుధ్య నిర్వహణకు కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ఆ కంట్రోల్ కేంద్రం ద్వారానే ప్రతి వాహనాన్ని ఎప్పటికప్పుడుకు తనిఖీ చేస్తూ నిర్వహించినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌కు పూర్తి స్థాయిలో కమాండ్ అధికారాలు ఇచ్చా రని తెలిపారు. అదే రకంగా మానుకోటలో కూడా పారిశుధ్య నిర్వహణలో అగ్రస్థానంలో నిలిచేందుకు మోడల్ వార్డులను ఎంపిక చేసి పారిశుధ్య చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో నివసించే ప్రతి పౌరుడు మున్సిపాలిటీని తన ఇంటిలాగా చక్క దిద్దుకోవాలని బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. మహబూబాబాద్ పట్టణాన్ని కూడా శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. మానుకోట పారిశుధ్య నిర్వహణను ముందుకు రావాలని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి ఫరీద్, సుర్ణపు సోమయ్య మరినేను వెంకన్న, దండబోయిన వెంకన్న, హరి,పోతురాజు నిమ్మల శ్రీను, మున్సిపాలిటీ చిప్ప ఉపేందర్, మేనేజర్ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు



మండల వ్యాప్తంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం తొర్రూరులో ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలు నిర్వహించారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పాటిమీది ఆలయంలో పూజలు నిర్వహించారు. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు మాట్లాడుతూ మంత్రి దయన్న ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు హనుమండ్ల దేవేందర్ రెడ్డి, ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, బిజ్జాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



విద్యార్థులు చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ అన్నారు. మంగళవారం వెంకటాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో తన సొంత ఖర్చులతో మంత్రి దయాకర్ రావు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు 7500 విలువచేసే టై బెల్టులను వెంకటాపురం, కేష్ల తండా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు గ్రామ పాఠశాల పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వాతి, ఉప సర్పంచ్ ధరావత్ రవి, గ్రామ కార్యదర్శి సుమన్, పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాసాచారి, కేష్ల తండా ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సహ ఉపాధ్యాయులు రఘు, వార్డ్ సభ్యులు రామ్మూర్తి, జ్యోతి, వెంకన్న, శ్రీనివాస్, లలిత, మల్లేష్, సోమ నరసమ్మ, భాస్కర్, గ్రామ ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మణరావు, వెంకన్న, నరసింహ, మాజీ ఉప సర్పంచ్ పిచ్చిరెడ్డి, రామన్న బద్రు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమగీతం పాడండి

కాంగ్రెస్ పార్టీరాష్ట్ర నాయకులు డాక్టర్ బోల్లేపల్లి కృష్ణ

నవతెలంగాణ-రఘునాథపల్లి



కేంద్రంలో బిజెపి తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారి పాలనకు చరమగీతం తప్పదని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బోల్లేపల్లి కృష్ణ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం బానాజీ పేట, మంగలి బండ తండా, గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఎంపీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఉన్నా కూడా ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన నడుస్తుందని ఆయన విమర్శించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ మరింత బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బేతి జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సదయ్య గౌడ్, నరసింహారెడ్డి, బాల్రెడ్డి, గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యస్థాపన కోసం యువత ముందుండాలి : ఐనాల పరశురాములు

నవతెలంగాణ-నరసింహులపేట



బహుజన రాజ్యస్థాపనకోసం యువత ముందుండాలి. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం ఆరెస్పి లక్ష్యం అని బిఎస్పీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు అన్నారు. మంగళవారం నరసింహులపేట మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ జనరల్ బాడీ సమావేశం ఎడ్ల లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి బిఎస్పీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఎనమిది దశాబ్దాలు పూర్తయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కేవలం తక్కువ జనాభా కలిగిన బ్రాహ్మణులు రెడ్లు, కమ్మలు, వెలమ దొరలు మాత్రమే పదే పదే అధికారం మార్పిడి చేసుకొం టూ పాలిస్తున్నారని అధిక జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీలు, అగ్రకుల పేదలకు ఓరిగింది సూన్యం అని, మళ్ళీ అధికార మార్పిడి కోసం రెడ్లు ఏకమవుచున్నారని స్థానిక ప్రజాప్రతినిధులను నడిపేది దొరలేనని వారి పాలనను పాతరేయుటకు బహుజనులు ఏకం కావాలన్నారు. ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో సబ్బండా జాతులు ఏకమై బహుజన రాజ్యం సాధించుకొని జనాభా ప్రాతిపధికన రాజ్యాధికారన్ని అనుభవించాలన్నారు. అనంతరం రెండు బూత్ కమిటీలను నియమించడం జరిగింది. ఈకార్యక్రమంలో బిఎస్పీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి, గ్రామనాయకులు మేడెబోయిన నాగరాజు యాదవ్, దుద్దిమెట్ల లింగన్న యాదవ్, గుమ్మడి శ్రీకాంత్, గోరెంట్ల పూర్ణచందర్, గుండ్ల శ్యాంసుందర్ పద్మశాలి, మంచ గణేష్ యాదవ్, ఊళ్లోజ్ మహేష్,నవీలే అప్పారావు, కంచనపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రోశయ్య జయంతి

నవతెలంగాణ-నర్సింహులపేట

మాజీ ముఖ్యమంత్రి (ఉమ్మడి ఏపీ) దివంగత నేత డా.కొణిజేటి రోశయ్య 90వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన నర్సింహులపేట ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చోడవరపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మా శెట్టి ఉపేందర్, ఉపాధ్యక్షులు బొల్లం సోమయ్య, గుద్దటి సోమ నరసయ్య, దేవస్థానం చైర్మన్ బి రమేష్ బాబు, జిల్లా ఆర్యవైశ్యయూత్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ విక్రమ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ సంతోష్, ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా తార

నవతెలంగాణ-పాలకుర్తి

కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన వడ్లకొండ తారను నియమించామని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, పెద్ది కృష్ణమూర్తిగౌడ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం బాధ్యులు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడిగే ఇందిరా బ్లాక్ కాంగ్రెస్ మహిళ కమిటీతో పాటు మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షులను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారని తెలిపారు. పాలకుర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన బండి పెళ్లి మణెమ్మ, కొడకండ్ల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అందే శ్రీవర్ణ, దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బోగాల మాలతిని నియమించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను మహిళల్లోకి తీసుకువెళ్లి చైతన్యం చేస్తామని తెలిపారు. మహిళ సాధికారిక కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమనర్సయ్య, చిలువేరు పెంటయ్య , కారుపోతుల శ్రీనివాస్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్, బిక్షపతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, సజ్జన్ నాయక్, బిసి సెల్ అధ్యక్షులు ఐలేశ్, పా లకుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, సేవాదళ్ నాయ కులు ఆదినారాయణ, కొడకండ్ల పట్టణ అధ్యక్షులు రవీందర్, రాఘవపురం సర్పంచ్ సోమా శ్రీను, బైరు భార్గవ్, మహేందర్, రెడ్డిరాజుల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, దామెర అనిల్, శ్రీను నాయక్, మహేందర్, బొడ మహేందర్, రమేష్ నాయక్, అశోక్, శ్రీకాంత్, వివిధ మండలాల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా బత్తిని భాస్కర్

నవతెలంగాణ- స్టేషన్‌ఘనపూర్

మానవ వ్యక్తిత్వ వికాస శిక్షణారంగంలో ఇంపాక్ట్ సంస్థ నుండి సర్టిఫైడ్ ట్రైనర్‌గా చిలుపూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన బత్తిని భాస్కర్ శిక్షణ పూర్తి చేసుకుని ట్రైనర్‌గా అర్హత సాధించారు. 32 రోజులపాటు ఆన్లైన్ తరగతులు ప్రతిరోజు ఆడియో, వీడియో అసైన్మెంట్ పూర్తి చేసిన సందర్భంగా సోమవారం సికింద్రాబాద్‌లోని మినర్వాగ్రౌండ్ హోటల్ వేదికగాట్రైనర్‌గా సర్టిఫికెట్ అందుకున్నారు. ఆఫ్ లైన్ తరగతులు ముఖాముఖి 1,2 రోజున 12 గంటలు పాటు శిక్షణ క్లాసులు నిర్వహించారు. పబ్లిక్ స్పీకింగ్, కమ్యూనికేటివ్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ లాంటి 22 అంశాలతో ఈ శిక్షణ పూర్తయింది. తరగతుల్లో అన్ని విభాగాల యందుప్రతిభ కనబరిచిన బత్తిని భాస్కర్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్రామీణ నేపథ్యంలోని యువతీ, యువకులకు వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఇలాంటి సంస్థ ఆశయానికి అనుగుణంగా, తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇంపాక్ట్ సంస్థ గురూజీ గం పా నాగేశ్వరరావు, నలిని, యాదగిరి, శేషాచార్యులు గురువులకు ధన్యవాదాలు తెలిపారు.

9న బ్రహ్మ గర్జన విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఈనెల 9న హైదరాబాదులో జరిగే బ్రహ్మ గర్జన విజయవంతం చేయాలని బ్రహ్మగర్జన మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ దిట్టకవి సుబ్రహ్మణ్యం పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక శివాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మగర్జన ప్రచార సామాగ్రిని విడుదల చేశారు. ఈ సందర్భంగా దిట్టకవి మాట్లాడుతూ తొమ్మిదిన ఉదయం మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుంచి బ్రహ్మగర్జన ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు ఈ బ్రహ్మగర్జన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ కోశాధికారి కొండపల్లి కేశవరావు మహబూబాద్ టీబిఎస్ఎస్ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రంగవర్జుల సుధాకర్ శాస్త్రి, చిట్టా శ్రీకాంత్ శర్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్లకు ఎంపిక

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తేదీన స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ల కొరకు ఎంపిక జరగనున్నట్లు ఎంఈఓ ఫుల్ చందు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4 తరగతి విద్యార్థులు 01-09-2013 నుండి 31-08-2014 తేదీలో పుట్టిన వాళ్లు, 5 తరగతి 01-09-2012 నుండి 31-08-2013 తేదీలో పుట్టిన వాళ్లకు మాత్రమే ప్రవేశం అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఉదయం10 గంటల నుండి 12 గంటల మధ్యలో రావాలని సూచించారు. స్టడీ దవీకరణ పత్రం, ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. పూర్తి సమాచారం కొరకు నోడల్ ప్రధానోపాధ్యాయులు రెహమాన్, పీఈటీ పుష్పలీలను సంప్రదించాలని సూచించారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యం

నవతెలంగాణ-పాలకుర్తి

హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మంగళవారం పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, అల్లం ప్రదీప్ రెడ్డి, గంగు కృష్ణమూర్తిలు ఝాన్సీ రెడ్డి ని కలిసిన వారిలో మురళీధర్ రెడ్డి, పాలకుర్తి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గద్దం యాక సోమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కాసాని ధర్మారెడ్డి, ఎర్రయ్య దామోదర్ రెడ్డి, గండిపల్లి యాకయ్య సైదులు రెడ్డి, కత్తుల సోమిరెడ్డి, సంఘీ వెంకన్న, కూస భాస్కర్ , రాహుల్ నాయక్, రవీంద్ర నాయక్, శ్రీపాల్ యాదవ్. పాలకుర్తి మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సలీం , ఘనగాని రాజేందర్ గౌడ్, పాలకుర్తి టౌన్ ప్రెసిడెంట్ కమ్మగాని నాగయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చెవిటి సధాకర్, టి మహేందర్ రెడ్డి, కత్తుల నరేష్ యాదవ్, కత్తుల శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అవినీతి పాలనకు కేరాఫ్ అడ్రస్ 'కేసీఆర్'

ఏఐసీసీ నాయకులు డా. బొల్లపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అవినీతి పాలనకు కేరాఫ్ అడ్రస్ "కేసీఆర్"అని ఏఐసీసీ నాయకులు డా. బొల్లపల్లి క్రిష్ణ విమర్శించారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఖమ్మంలో జరిగిన జనగర్జన వేదికగా తరలిన జన సందోహం, కాంగ్రెస్ పార్టీ ప్రజాదరణ చూసి కడియం అక్కసు వెళ్లగక్కుతున్నారని, మతిస్థిమితం కోల్పోయిన వాడిగా, కాలితప్పి, ఆలోచన లేకుండా తన మాటలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని వాగ్దానాలు చేస్తున్నాయని, కాంగ్రెస్ మాటిచ్చి అమలు చేయని వాగ్దానాలు ఏంటో కడియం చెప్పాలని సవాల్ విసిరారు. కర్ణాటకలో గెలుపొందిన తక్షణమే, అధినాయకుడు రాహుల్ చేసిన హామీలు అమలవుతున్నాయన్నారు. కేసీఆర్ గద్దెనెక్కక మునుపు దళితున్ని సీఎం చేస్తానని, దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూం ఇండ్లు, రైతులకు రుణమాఫీ, ఇంటికో ఉద్యోగమని నమ్మబలికిన బోగస్ ముఖ్యమంత్రి కేసీఆర్ టీంలో ఉంటూ ఈ తీరుగా మాట్లాడుతున్న కడియం విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. కేవలం అధికార తాపత్రయంతో 2014లో నాటి టిఆర్ఎస్ లో చేరి కేవలం తన కూతురు టికెట్ కోసం ఆరాటమే తప్ప, ఒక దళిత ఉద్యమకారుడు చనిపోతే అధికారిక అంత్యక్రియలు జరపలేదని ప్రశ్నించాల్సింది పోయి తమ పార్టీ బహిరంగ సభ సక్సెస్ కావడంతో, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం, 40 ఏళ్ల తన రాజకీయ అనుభవానికి తగదని హితవు పలికారు. ఇన్నాళ్లు రాజకీయాల్లో ఉంటూ నియోజక వర్గంలో ముఖ్యంగా దళితుల్లో రెండో కేటగిరీని ఎదగనిచ్చారాని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో అనేక సమస్యలను పట్టించుకోకుండా, తన నియోజకవర్గమంటూ ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రంలో సబ్ డివిజనల్ ప్రిన్సిపల్ సివిల్ కోర్ట్ జూన్ 2022లో మంజూరైతే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అడ్డకాలేసి ఆపుతుంటే ఆ ఇద్దరూ ఉప ముఖ్యమంత్రులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే కడియం శ్రీహరి, డా. రాజయ్యలు నియోజకవర్గ కేంద్రంలో నెలకొల్పేలా చూడాలని, స్థలం లేదనో, ఒకవేళ ప్రైవేట్‌గా నడిపించినా, కాంగ్రెస్ పార్టీగా అద్దె తాము చెల్లిస్తామన్నారు. ఇక్కడ కడియంకు ఏం పని లేదని, పర్వతగిరి, వర్ధన్న పేట నియోజక వర్గ స్థానికుడైన కడియంఅక్కడి నుండి,తాను లేదంటే తన కూతుర్ని నిలిపి, గెలిపిస్తే సంతోషమని, ఇక్కడి ప్రజలే తనని పంపే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీయని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భేతి జయపాల్ రెడ్డి, మండల తూటి నర్సింహరెడ్డి, మాజీ జెడ్పీటిసి సదయ్య గౌడ్, చింత దేవదాసు, సంపత్, నీల నర్సింహులు, పొదల రవి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



ఆకుపచ్చ తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను సూచించారు. మంగళవారం మండలంలోని తొర్రూరు, లక్ష్మీనారాయణ పురం గ్రామాలను సందర్శించి హరితహారం లో ఏర్పాటు చేసిన మల్టీ లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్లను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. రెవెన్యూ ప్లాంటేషన్ల ద్వారా నాటిన మొక్కల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం లక్ష్మీనారాయణపురం శివారు మారమ్మ ఆలయ సమీపంలో గల బండపై హరిత హోటల్ నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని డి ఆర్ డి ఓ గూడూరు రామ్ రెడ్డి తో పాటు టూరిజం శాఖ అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లా కేటాయించిన నర్సరీలు, మల్టీ లేయర్ ఏవెన్యూ ప్లాంటేషన్స్ ల్లో మొక్కల పెంపకం సంరక్షణ కోసం ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకొని మొక్కలను సంరక్షించాలని ఆదేశించారు. హరితహారంలో మొక్కలు నాటేందుకు ప్రతి ఉపాధిహామీ కూలీకి పనులు కనిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, టూరిజం శాఖ అధికారులు గోపాలరావు, ఏడి సర్వే ల్యాండ్ కొండల్ రెడ్డి, టూరిజం డిఈ ఆంజనేయులు, ఆర్కిటెక్ దివాకర్, తహసిల్దర్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీఓ వనపర్తి అశోక్ కుమార్, తొర్రూరు, లక్ష్మీనారాయణ పురం పంచాయతీ కార్యదర్శులు మహేష్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు పంపిణీ

నవతెలంగాణ-నెల్లికుదురు

పోడు సాగు చేసుకున్న పోడు రైతులకు పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ తెలిపారు. నెల్లికుదుర్ మండలంలో మీట్యా తండా గ్రామం మరియు హెమ్లా తండా గ్రామాలలో నిర్వహించిన గిరిజన రైతులకు పొడు భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పోడు సాగుదారులకు పట్టించుకోవడంలేదని నేడు కేసీఆర్ ప్రభుత్వం పోడు సాగుదారులకు పర్మినెంట్‌గా పట్టాలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, సర్పంచులు నరేష్, వీరన్న, భీముడు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత క్రమంలో కులవృత్తులకు చేయూత

ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

బీసి కులవత్తులు, చేతివత్తులతో జీవనం సాగిస్తున్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయంగా అందించే లక్షా రూపాయల ఆర్థికసాయం రుణాలను ప్రాధాన్యత క్రమంలో అందిస్తూ, అర్హులైలందరికీ చేయూతనిస్తోందని ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా, పారదర్శకంగా చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష రూపాయల రుణం ఆర్థిక సాయంగా పొందబోయే 15 బీసీ కులాలను లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవోలు శ్రీధర్ స్వామి, వేణుగోపాల్ రెడ్డి, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ చిట్ల

నవతెలంగాణ-లింగాలఘనపురం



పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకు నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి మంగళవారం మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు వార్డు సభ్యులు నర్సింహులు ఉన్నారు.